తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
ఆదివారం
31 మే 2026
పేజీలు : 8



## వలిగొండ-తొర్రూర్ హైవేపై భద్రతా చర్యలు చేపట్టాలి

### అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుకు ఏఐఎస్ఎఫ్ వినతిపత్రం

**మోత్కూరు మే 30 (జనంసాక్షి)**
వలిగొండ?తొర్రూర్ జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టి, అవసరమైన చోట్ల సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ వలిగొండ-తొర్రూర్ హైవేపై ముఖ్యంగా మోత్కూర్ మండల పరిధిలోని పలు గ్రామాల వద్ద సరైన హెచ్చరిక సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాల్లో అనేక మంది గాయపడటమే కాకుండా పలువురు ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. ప్రధాన రహదారికి అనుసంధానంగా ఉన్న గ్రామాల వద్ద వాహనాలు అధిక వేగంతో ప్రయాణించడం వల్ల ప్రజలు రోడ్డు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పాఠశాలలు, గ్రామ ప్రవేశ ద్వారాలు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాద హెచ్చరిక బోర్డులు, దిశా సూచికలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజల ప్రాణ రక్షణ దృష్ట్యా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు సమస్యను పరిశీలించి సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా మరియు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**యాదాద్రి, కరస్పాండెంట్ మే 30 (జనంసాక్షి)**
కలెక్టరేట్ ఆవరణలో జూన్'2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు వేడుకలు నిర్వహించే ప్రాంగణం, జెండా ఆవిష్కరణ స్థలం, పోలీస్ పరేడ్ గ్రౌండ్ ఏర్పాట్లు, విద్యుత్, పారిశుధ్య సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు, సలహాలు అందించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా, సక్రమంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో అంజిరెడ్డి , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### స్నేహ మాక్ పార్లమెంట్ లో పాల్గొన్న కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కె.నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
కిశోర బాలికలు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో నిలవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకాంక్షించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల వారోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం కలెక్టరేట్ లో స్నేహ మాక్ పార్లమెంట్ ను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె.నరసింహ, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టుదల, వ్యక్తిత్వ వికాసం, మంచి అలవాట్లతోనే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని వివరించారు. అనంతరం బాలికలందరూ కలెక్టరేట్ లో వివిధ శాఖలకు సందర్శించి జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ మాక్ పార్లమెంట్‌లో జిల్లాలోని 23 మండలాల నుండి 15 నుంచి 18 సంవత్సరాల వయస్సు గల 212 మంది కిశోర బాలికలు సభ్యులుగా పాల్గొన్నారు. జక్కలి రూప స్నేహ చంద్ర స్పీకర్‌గా వ్యవహరించిన ఈ సభలో బాలికలు ప్రజాస్వామ్య వ్యవస్థ, నాయకత్వ లక్షణాలు, సమాజంలోని పలు కీలక సమస్యలపై చర్చించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మే 25 నుండి ప్రారంభమైన వారోత్సవాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ పిడి ఆర్.సన్యాసయ్య, డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, డిఈఓ అశోక్, డిడిటిఓ శంకర్, అడిషనల్ డీఆర్‌డీఓ ఎ.సురేష్, డీపీఎం, ఏపీఎంలు, సీసీలు, సఖి, భరోసా కేంద్రం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దరైతుల అవస్థలు చూసి అధికారులను మునుగోడు ఎమ్మెల్యే

వార్తా లోపలి పేజీలో

## అగ్నిబాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





**పినపాక, మే 30(జనంసాక్షి):**
పినపాక మండలం పాండరంగాపురం గ్రామపంచాయతీ పరిధిలోని ఇప్పలగుంపు గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన కుటుంబాలను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం పరామర్శించారు. ప్రమాదంలో గొగ్గెల అబ్బయ్య, కొమరం రాంబాబు కుటుంబాల ఇళు పూర్తిగా దగ్ధమై తీవ్ర నష్టపోయిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రామనాథం, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్, స్థానిక సర్పంచ్ ఈసం భవతి, ప్రజాప్రతినిధులతో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితులను ఓదార్చారు. ఈ సందర్భంగా తన సొంత నిధుల నుంచి తక్షణ ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే, బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద కొత్త ఇళ్లు మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అగ్నిప్రమాదంలో జరిగిన నష్టాన్ని అధికారులు అంచనా వేసి, ప్రభుత్వ నిబంధనల మేరకు అందాల్సిన సహాయాన్ని త్వరితగతిన అందించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలవడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు కొరసా ఆనంద్, సీనియర్ నాయకులు పేరం వెంకటేశ్వర్లు, అర్జున్, కంది భరత్ రెడ్డి, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థి ప్రతిభ



**భద్రాద్రి కొత్తగూడెం 30/5 జనంసాక్షి:**
టీజీ ఈసెట్-2026 ఫలితాల్లో భద్రాద్రి కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థి మొహమ్మద్ రయ్యాన్ హష్మీ సరికొత్త రికార్డు. టీజీ ఈసెట్-2026లో మెకానికల్ విభాగంలో స్టేట్ 6వ ర్యాంకు సాధించిన మొహమ్మద్ రయ్యాన్ హష్మీ. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి నిర్వహించిన ఈ-సెట్-2026 ఫలితాల్లో భద్రాద్రి కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థి మొహమ్మద్ రయ్యాన్ హష్మీ రాష్ట్రస్థాయిలో 6వ ర్యాంకు సాధించడమే కాకుండా, ఇంటిగ్రేటెడ్ కేటగిరీలోనూ 587వ ర్యాంకు సాధించి డబుల్ ఘనత సాధించాడు. మే 14న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ-సెట్ ప్రవేశ పరీక్ష ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ డిప్లొమా ఫైనల్ ఇయర్ పూర్తి చేసిన రయ్యాన్ హష్మీ, బీటెక్ లో చేరేందుకు ఈసెట్ రాసి టాప్-10లో నిలిచాడు. రయ్యాన్ సాధించిన విజయంపై కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు. "ప్రభుత్వ కళాశాలలో చదివి, పట్టుదలతో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించడం ఇతర విద్యార్థులకు స్ఫూర్తి అని, రయ్యాన్ కష్టపడే తత్వం, క్రమశిక్షణ అందరికీ ఆదర్శం" అని యాజమాన్యం పేర్కొంది. ఈ సందర్భంగా రయ్యాన్ హష్మీ మాట్లాడుతూ, "తన విజయం వెనుక తల్లిదండ్రులు, లెక్చరర్ల ప్రోత్సాహం ఉందని. డిప్లొమా చదువుతూనే రోజూ 6-7 గంటలు ఈసెట్ కు ప్రిపేర్ అయ్యానని, లక్ష్యం ఉంటే మంచి ఫలితాలు, ర్యాంకు సాధించవచ్చని తెలిపాడు.
బీటెక్ లో కంప్యూటర్ సైన్స్ లేదా మెకానికల్ విభాగంలో చేరి భవిష్యత్తులో పరిశోధనా రంగంలో రాణించాలని ఉందని తెలిపాడు. సాధారణ కుటుంబం నుంచి వచ్చి, ప్రభుత్వ కళాశాలలో చదివి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన రయ్యాన్ విజయం జిల్లా విద్యార్థుల్లో నూతనోత్సాహం నింపిందని విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు. పలువురు ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు రయ్యాన్ కు అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు సర్కార్ బడుల్లోనే చదవాలి:చట్టం చేయండి

### ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జిల్లా తిరుమలేష్ మాదిగ

**మర్రిగూడ, మే 30 (జనంసాక్షి)**



ప్రభుత్వ పాఠశాలలను బతికించుకోవాలంటే జిల్లా కలెక్టర్ నుంచి అటెండర్ వరకు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చదివించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జిల్లా తిరుమలేష్ మాదిగ డిమాండ్ చేశారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన ఈ మేరకు ప్రభుత్వాన్ని నిలదీశారు.కోట్లు ఖర్చుపెట్టి నిర్వహిస్తున్న 'బడిబాట' కార్యక్రమం కేవలం ఫోటోలకే పరిమితమైంది. సర్కార్ టీచర్లే తమ పిల్లలను ప్రైవేటు కార్పొరేట్ స్కూళ్లలో చదివిస్తూ, పేదల ఇళ్లకు వెళ్లి 'మీ పిల్లల్ని మా బడిలో చేర్పించండి' అని అడగడం సిగ్గుచేటు. ముందు వారి ఇళ్లలోనే బడిబాట మొదలుపెట్టాలి" అని తిరుమలేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రభుత్వ బడుల నుంచి జీతాలు తీసుకునేది ప్రభుత్వ ఉద్యోగులే. కానీ వారి పిల్లలను మాత్రం లక్షలు ఫీజులు కట్టి ప్రైవేటులో చదివిస్తున్నారు. తాము పనిచేసే వ్యవస్థపై వారికే నమ్మకం లేనప్పుడు సామాన్య ప్రజలకు ఎలా నమ్మకం కలుగుతుంది? ప్రభుత్వ పాఠశాలల పతనానికి 100% కారణం ప్రభుత్వ ఉద్యోగుల వైఖరే" అని ఆయన ధ్వజమెత్తారు."కలెక్టర్ కొడుకు, ఎమ్మార్వో కూతురు ప్రభుత్వ బడిలో అడుగుపెడితే ఆ స్కూల్‌లో అన్నీ ఆటోమేటిక్‌గా వస్తాయి. మరుగుదొడ్లు కడతారు, టీచర్లు టైంకి వస్తారు, ఇంగ్లీష్ మీడియం సరిగా చెప్తారు. ఎందుకంటే ప్రశ్నించే తల్లిదండ్రులు వ్యవస్థలోకి వస్తారు. ఆ ప్రయోజనం పేద పిల్లలకూ దక్కుతుంది" అని ఆయన అన్నారు."ప్రభుత్వానికి నిజంగా పేదల పట్ల ప్రేమ ఉంటే ఇప్పటికిప్పుడు ఈ చట్టం తేవాలి. లేకపోతే బడిబాట అనేది ఉత్తుత్తి మాటగానే మిగిలిపోతుంది. ప్రభుత్వ బడిని బతికిస్తే పేదవాడి బతుకు బాగుపడుతుంది" అని తిరుమలేష్ తేల్చిచెప్పారు.

### ప్రజల కష్టాల్లో తోడుగా.. మానవత్వమే లక్ష్యంగా

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక భరోసా!

### మంత్రి పొంగులేటి ఆదేశాలతో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుల కుటుంబాలకు ఆర్థిక భరోసా



**తిరుమలాయపాలెం మే 30 (జనంసాక్షి ) :** ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ మానవత్వాన్ని చాటుతున్న తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం మండల పరిధి లో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. మండలం లోని తిరుమలాయపాలెం బాలాజీ నగర్ తండా, వెదుళ్ల చెరువు, పిండిప్రోలు, తెట్టేలపాడు, కేశవాపురం, తిప్పారెడ్డిగూడెం, అజ్మీర తండా, జల్లేపల్లి, హైదర్ సాయిపేట, పడమటి తండా, జోగులపాడు, పాతర్లపాడు, గోల్ తండా, చంద్రు తండా, దమ్మాయిగూడెం గ్రామాలకు చెందిన మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10,000 చొప్పున 100 కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని×× అందించి వారి కుటుంబాలకు భరోసా కల్పించారు.ఈ సందర్భంగా కూసుమంచి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ మాట్లాడుతూ, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలవడం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నైజమని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా, మానవతా దృక్పథంతో పేద మరియు బలహీన వర్గాల కుటుంబాలకు అండగా నిలుస్తూ పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు.కుటుంబ పెద్దను కోల్పోయి తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబాలకు అందించిన ఈ ఆర్థిక సహాయం కేవలం డబ్బు మాత్రమే కాదని, కష్టకాలంలో తమకు తోడుగా నిలిచే నాయకత్వం ఉందనే ధైర్యాన్ని కల్పించిందని లబ్ధిదారులు పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద కుటుంబాలకు సహాయం అందిస్తూ సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్న పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సేవలను స్థానిక ప్రజలు అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలని కోరారు."ప్రజల కష్టాల్లో తోడుగా... ఆపదలో అండగా... మానవత్వమే లక్ష్యంగా పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు కొనసాగుతున్నాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల అశోక్ మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ . మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ మండల నాయకులు ఉన్నాం రాజశేఖర్, పోట్ల కిరణ్ . తాటికొండ కిరణ్ గొల్ల లింగన్న ధరావతు సుజాత నరసింహారావు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్ . గుగ్గిళ్ళ అంబేద్కర్. ఫయాజ్ . బానోత్ చిమ్లా లంజపల్లి శ్రీనివాస్ నల్లబోతు లింగన్న . పుసులూరి సురేష్ బెజ్జనబోయిన రాంబాబు నరేష్ . బైర మహేష్ . బాలాజీ కుంభం ఉపేందర్ వేల్పుల వీరన్న వీరదాసు వినోద. లూనావత్ తిరుపతి గుగులోత్ కమల చామకూరి శ్రీనివాస్ . రమేష్ . మల్సూర్ . నరసయ్య సంజీవరావు పూసులూరి రమేష్ . జడల రమేష్ . గోగులోతు సురేష్ బానోత్ అనిల్ . షేక్ కరీం గుగులోతు వీరన్న నిక ప్రజాప్రతినిధులు, ట్రస్ట్ ప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళల సమస్యలకు పరిష్కార వేదిక

### భువనగిరిలో జెండర్ రిసోర్స్ సెంటర్ ప్రారంభం

**భువనగిరి, మే30 (జనంసాక్షి)**



మహిళల హక్కుల పరిరక్షణ, కుటుంబ సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం సాధనకు తోడ్పడే జెండర్ రిసోర్స్ సెంటర్ (ఉఖీఅ) భువనగిరిలో అందుబాటులోకి వచ్చింది. ఆఖీఆం-ౕాఇఖీఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ నిర్వహణలో ఏర్పాటు చేసిన ఉచిత కుటుంబ సలహా కేంద్రాన్ని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కుటుంబ కలహాలు, మహిళల హక్కులు, లింగ వివక్ష, గృహ హింస, ఆరోగ్య సమస్యలు, పోషకాహార అంశాలపై బాధితులకు ఉచితంగా న్యాయపరమైన, మానసిక సలహాలు అందించడం ఈ కేంద్రం ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు సమగ్ర పరిష్కారాలను అందించడంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.మండల స్థాయి సోషల్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ కేంద్రం పనిచేస్తుందని, అవసరమైన వారు నేరుగా కేంద్రాన్ని సంప్రదించి సేవలు పొందవచ్చని ఆమె సూచించారు. మహిళల సాధికారత, ఆత్మవిశ్వాస పెంపు, కుటుంబ వ్యవస్థ బలోపేతానికి జెండర్ రిసోర్స్ సెంటర్ ఒక మార్గదర్శక వేదికగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమం అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్‌ను మహిళా సంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ శ్రీమతి యాసిన్ నగేష్, జడ్పీ డిప్యూటీ సీఈవో శ్రీనివాస్, ఎంపీడీవో దినకర్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రసాల శిరీష, కార్యదర్శి ఏదునూరి వాణి, కోశాధికారి కవిత, ఏపీఎం పాశికంటి మల్లేశం, సీసీలు అఫ్సర్, అలివేలు, మల్లేష్, కవిత, అకౌంటెంట్ పుష్ప, జీఆర్సీ సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులు చొక్కా కుమారి, తిరుమల, సత్యలక్ష్మి, అంజమ్మ, మౌనిక, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దరైతుల అవస్థలు చూసి అధికారులను మునుగోడు ఎమ్మెల్యే

సంస్థాన్ నారాయణపురం. మే 30. ( జనం సాక్షి):
మునుగోడు శాసనసభ్యుల కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ధాన్యము కొనుగోలు కేంద్రాల వద్ద అవస్థలు పడుతున్న రైతులకు అండగా ఉంటూ వెంటనే ధాన్యాన్ని పరిసరాల ప్రాంతాలలో గోదాముల వద్ద డంపింగ్ చేయాలని, అధికారులను ఆదేశించడం జరిగింది. ధాన్యం ఎగుమతులు దిగుమతులు తన సొంత ఖర్చులు 10 లక్షల 30 వేల రూపాయలు ఇవ్వనైనది.దీనితో వెంటనే స్పందించి యాదాద్రి భువనగిరి జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ,తాసిల్దారు,ఆర్ఐ, సంబంధిత అధికారులు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సమీపంలో ఉన్న బయో డీజిల్ కంపెనీ గోదాం ప్రక్కన ఉన్న కంపెనీ రెండు గోదాములను పరిశీలించి చిన్న చిన్న మైనర్ రిపేర్లను చేయించాలని, ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని భద్రత చర్యలు సక్రమంగా ఉండే విధంగా సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బయో డీజిల్ కంపెనీ జిఎం శ్రీనివాసరావు, వారి సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మందు గుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, రాచకొండ రమేష్, కురిమిద్ద గోపాలు, బద్దుల యాదగిరి, చింతల సత్యనారాయణ, మెట్టు గిరి, బోయిన శ్రీను, దశరథ, తదితరులు పాల్గొన్నారు.





## విజయీభవ ట్రస్టు విద్యార్థులలో చెరగని ముద్ర

### విజయీభవ ట్రస్ట్ సేవలు అభినందనీయం..

### ప్రముఖ సినీ నటుడు, మిమిక్రీ ఆర్టిస్ట్ (ఫన్‌స్టార్) శివారెడ్డి..

**కోదాడ( జనంసాక్షి):**
ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని ప్రముఖ సినీ నటుడు, మిమిక్రీ ఆర్టిస్ట్ శివారెడ్డి కొనియాడారు. శనివారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో విజయీభవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజయీభవ ప్రతిభ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కోదాడ పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 250 మంది ఉత్తమ విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా అవార్డులను అందజేశారు. చారు గుండ్ల ప్రవీణ రాజశేఖర్ సభా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో శివారెడ్డి మాట్లాడుతూ విజయీభవ ట్రస్ట్ ద్వారా అందుతున్న విద్యా సేవలు అద్వితీయమని, ఇవి విద్యార్థుల హృదయాల్లో చెరగని ముద్ర వేస్తాయని పేర్కొన్నారు. పేద విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, మానసిక వికాసం పెంచేందుకు వ్యక్తిత్వ వికాస పాఠాలు బోధించడంతో పాటు, ఫలితాలు వచ్చాక ఇలా ప్రతిభ అవార్డులతో సత్కరించడం సమాజానికి ఆదర్శనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో విజయీభవ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు నీలా సత్యనారాయణ, గౌరవ సలహాదారు పైడిమర్రి సత్య బాబు, అవొపా జిల్లా అధ్యక్షులు ఇమ్మడి రమేష్, ఆర్యవైశ్య జిల్లా మహిళా అధ్యక్షురాలు గరిణే ఉమామహేశ్వరి శ్రీధర్,విజయీభవ ట్రస్ట్ సలహాదారులు పందిరి సత్యనారాయణ, యాదా శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి వంగవీటి లోకేష్ , కోశాధికారి ఇరుకుల్ల చెన్నకేశవరావు, సభ్యులు వెంపటి వెంకటరమణ, పట్టి నరేందర్, చీదేడ్ల హనుమంతరావు, దేవరశెట్టి శంకర్, మహిళా సభ్యులు ఓరుగంటి రమాదేవి,చిట్టిప్రోలు పద్మావతి,వంకాయల స్వాతి,కొండూరు మాధవి, వంగవీటి సత్య తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక శోభలో పెంట్లం గ్రామం

## వైభవంగా కంఠమహేశ్వర స్వామి ద్వితీయ వార్షికోత్సవాలు

**అన్నపురెడ్డిపల్లి మే 30 (జనంసాక్షి)**
పెంట్లం గ్రామం ఆధ్యాత్మిక భక్తి పారవశ్యంలో మునిగితేలింది. గౌడ కులస్తుల ఆరాధ్యదైవం శ్రీ సురమాంబ సమేత కంఠ మహేశ్వర స్వామి (కాటమయ్య) వారి ద్వితీయ వార్షికోత్సవ మహోత్సవాలు మూడు రోజులు పురస్కరించుకొని ఆడబిడ్డలు బోనమెత్తి మగవారు కంటమహేశ్వర స్వామి మాలలతో అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగాయి.

**భక్తి పారవశ్యంలో భక్తజనం**
ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి వేదమంత్రో చ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు, విశేష అభిషేకాలు నిర్వహించారు. భక్తులు స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలను సమర్పించి, తమ మొక్కులను భక్తిశ్రద్ధలతో చెల్లించుకున్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలివచ్చిన వేలాదిమంది భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.

**దాతృత్వానికి నిదర్శనం**
ఈ ఆలయ నిర్మాణం భక్తుల పాలిట వం ప్రసాదంగా నిలిచింది. ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తూ స్థలాన్ని విరాళంగా ఇచ్చిన ఈదూరి మధుసూదన్ శర్మ, మంగళగౌరి మహాలక్ష్మి దంపతుల దాతృత్వాన్ని గ్రామస్తులు కొనియాడారు. వారి సేవలను గుర్తించిన ఆలయ కమిటీ సభ్యులు ఆ దంపతు లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. దైవకార్యాలకు దాతలు అందించే ఇటువంటి చేయూత ఎందరికో స్ఫూర్తి దాయకమని గ్రామ స్తులు అభిప్రాయపడ్డారు. ఈ మహోత్సవానికి అన్నపురెడ్డిపల్లి ఎస్సై విజయ సింహారెడ్డి మరియు పెంట్లం గ్రామ సర్పంచ్ కారం శివ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పెంట్లం గ్రామం భక్తి సంప్రదాయాలకు నెలవుగా నిలిచిందని కులదైవ ఆరాధనతో పాటు గ్రామంలోని ప్రజలందరూ ఐకమత్యంతో





ఉండటం అభినందనీయమని కొనియాడారు. ?ఉత్సవాలను విజయవంతం చేయడంలో గౌడ కులస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, యువజన సంఘాలు మరియు గ్రామ పెద్దలు అహర్నిశలు శ్రమించారు. గ్రామం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని భక్తులు మనసారా కోరుకున్నారు. ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని, స్వామివారి తీర్థ ప్రసాదాన్ని స్వీకరించి పునీతులయ్యారు.

# ఎమ్మెల్యే కోరం కనకయ్య పై అనుచిత వ్యాఖ్యలు సహించం

## జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్ రావు, మండల అధ్యక్షులు లక్కినేని శ్యామ్ మోహన్



**టేకులపల్లి, మే 30(జనంసాక్షి):**
ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఆయన సతీమణి కోరం లక్ష్మి, సోదరుడు కోరం సురేందర్ లపై బిఆర్ఎస్ నాయకులు నిరాధారమైన ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలు సహించబోమని, అలాంటి వారిపై నియోజకవర్గ ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు లక్కినేని శ్యామ్మోహన్ హెచ్చరించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య ఎలాంటి వారో నియోజకవర్గ ప్రజలకు తెలుసు అని, సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి, మూడు పర్యాయాలు గా ఇల్లందు నియోజకవర్గంలో ప్రజాప్రతినిధిగా ఎంతో అభివృద్ధి సాధించారని, గత ఎన్నికల్లో రాష్ట్రస్థాయిలోనే భారీ విజయాన్ని సాధించి ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. అలాంటి ఎమ్మెల్యే కనకయ్య ఆయన కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు, నిందారోపణలు చేయడం బిఆర్ఎస్ పార్టీ నాయకులకు తగదని, ఇలాంటి బురదల్లే ప్రయత్నాలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరని వారు హెచ్చరించారు.

# రాష్ట్రంలో పాలన గాడి తప్పిపోయింది - బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్

**యాదగిరిగుట్ట మే 30 (జనంసాక్షి):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో శనివారం రోజు పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ అధ్యక్షతన మీడియా సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన గాడి తప్పిపోయింది. రైతులను పట్టించుకునే నాథుడు లేడు. ఉత్తంకుమార్ రెడ్డి మాటలు హాస్యాస్పదంగా ఉంది. బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేలు పర్యటన చేసేంతవరకు వడ్లను కొనే పరిస్థితి ఈ రాష్ట్రంలో లేదు. ఎక్కడ కుప్పలు అక్కడే ఉన్నాయి. అన్నదాతలు హరిగోస పడుతున్నారు, లారీలలో కనీసం వడ్లు తరలించే పరిస్థితి కూడా లేదు అని అన్నారు. మంత్రులు, సీఎం ఎవరు కుమ్ములాటలు వాళ్లకు ఉన్నాయి, రైతుల కష్టాలు వాళ్లకు హాస్యాస్పదంగా అనిపిస్తుంది. రైతులను హేళన చేసి అవమానిస్తున్నారు. ఈ రాష్ట్రంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఇన్స్టాగ్రామ్ లో రీల్స్ కే పరిమితం అవుతున్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్, మండల అధ్యక్షులు



గుంటుపల్లి మహేశ్వరి సత్యం , జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, కొప్పుల యాదిరెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ , మండల కౌన్సిల్ మెంబర్ మహేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గోపగాని ప్రసాద్ ,పట్టణ కార్యదర్శి దొమ్మట ప్రభాకర్ ,ఆవుల సత్యనారాయణ, ఆలేటి కర్ణ , పలువుల సురేష్ ,సీనియర్ నాయకులు దాచేపల్లి రాజు , లెంకల పల్లి శ్రీనివాస్ ,బోనగిరి శ్యాంసుందర్, బందార మల్లేష్ ,ఆరుట్ల స్వాతి , నంగునూరి బాలరాజు, దొమ్మట నరేష్, మిరియాల కృష్ణ ,దొంత భరత్ ,బండి మహేష్ , జోగు మహేష్ ,గౌటి పోచయ్య, గోపాల అంజలి ,పంజాల గోవర్ధన్, కూరెళ్ల బాల చారి ,ఆకుల దేవేందర్, అజ్మీరా కిషన్ నాయక్ ,సుదగాని శివ, కర్రె లక్ష్మయ్య ,రాపోలు నవీన్ ,కాలూరి విజయ్ ,తదితరులు పాల్గొన్నారు.

## మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏలిపెద్ది కరుణాకర్ రెడ్డి కుటుంబానికి ఆర్థిక సహాయం

**గుండాల మే 30 (జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా,గుండాల మండలం మాసాన్ పల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఏలిపెద్ది కరుణాకర్ రెడ్డి కుటుంబానికి మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ అండగా నిలిచింది. మానవసేవే మాధవసేవ నినాదంతో ముందుకెళ్తున్న మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,రూ. 5016/-రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు ఈ సందర్భంగా ఫౌండేషన్ సోషల్ మీడియా కన్వీనర్ (కోశాధికారి) మలిపెద్ది విక్రమ్ రెడ్డి, గుండాల మండలం ఫౌండేషన్ ఇంచార్జ్ మల్లెపాక మదన్ మోహన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులకు అందిచడం జరిగింది. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు మద్దుల బాల్ రెడ్డి, ఏలిపెద్ది సురేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి రాందయాకర్ రెడ్డి, ఏలూరి నర్సిరెడ్డి సిద్ధారెడ్డి, హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 40 వేల విలువగల వరిగడ్డి వాము దగ్ధం

**తుంగతుర్తి మే 30 (జనంసాక్షి)**
బలంగా వీచిన ఈదురు గాలులకు స్తంభం పైన ఉన్న కరెంటు వైర్లు ఒకదానికి ఒకటి తగిలి మంటలు చెల్లరేగడంతో వరిగడ్డి మోపులు దగ్ధమైన సంఘటన శనివారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది, మండల కేంద్రానికి చెందిన షేక్ మీరా సాబ్ ఇటీవల తనకున్న నాలుగు ఎకరాల లో వరి సాగు చేశాడు, వరి కోసినానంతరము వరిగడ్డిమోపులను తన వ్యవసాయ క్షేత్రంలో మోపులుగా కట్టి నిలువ చేశాడు శనివారం సాయంత్రం బలంగా వీచిన గాలులకు కరెంటు స్తంభం పై ఉన్న తీగలు ఒకదానికి ఒకటి తగిలి మంటలు చెలరేగడంతో పక్కనే ఉన్న వరిగడ్డి వాముకు వ్యాపించడంతో మంటలు చెలరేగాయి దీంతో వరిగడ్డి వాము పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది ఈ మేరకు తనకు 40 వేల రూపాయల విలువ గల వరిగడ్డి దగ్ధమైందని బాధితుడు వాపోయాడు, ఇప్పటికైనా అధికారులు స్పందించి తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని స్థానిక సర్పంచ్ మల్లె పాక సాయి బాబా కోరుతున్నారు




# కాలు తీసేయాలన్న కేసులను నడిపించి చూపించాం

- ఇలిజారోవ్ పద్ధతితో క్లిష్ట కేసుల్లో విజయాలు
- ప్రమాదాల్లో తీవ్రంగా దెబ్బతిన్న అవయవాలను కాపాడిన టీఆర్ఆర్ ఆసుపత్రి
- ఏడాదిన్నర కాలంలోనే అసాధ్యమైన కేసులకు విజయవంతమైన చికిత్స : డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్

**ఖమ్మం, (జనంసాక్షి) :**
పెద్ద పెద్ద ఆసుపత్రుల్లో కాలు తొలగించక తప్పదని చెప్పిన క్లిష్ట కేసులకు విజయవంతంగా చికిత్స అందించి రోగులను తిరిగి నడిచే స్థితికి తీసుకొచ్చామని ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం టీఆర్ఆర్ ఆసుపత్రి లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాన్యులకు నమ్మకమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఏడాదిన్నర క్రితం ప్రారంభమైన టీఆర్ఆర్ ఆసుపత్రి, అనేక క్లిష్ట ఆర్థోపెడిక్ కేసుల్లో విజయాలు సాధించిందన్నారు. ముఖ్యంగా 'ఇలిజారోవ్' పద్ధతి ద్వారా ప్రమాదాల్లో తీవ్రంగా దెబ్బతిన్న కాళ్లను కాపాడి రోగులకు కొత్త జీవితాన్ని అందించామని చెప్పారు. రోడ్డు ప్రమాదంలో కాలు తీవ్రంగా దెబ్బతిన్న శ్రీలతకు 12.2 సెంటీమీటర్ల మేర కాలు పొడవు పెంచి అవయవాన్ని కాపాడినట్లు తెలిపారు. అలాగే ఎముక అతుక్కోక ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న ఉదయ్‌కు 6 సెంటీమీటర్లు, తీవ్ర ఫ్రాక్చర్లు మరియు ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న సురేష్‌కు 8 సెంటీ మీటర్లు కాలు పొడవు పెంచి విజయవంతంగా చికిత్స అందించామని పేర్కొన్నారు. లారీ ప్రమాదంలో రెండు కాళ్లు తీవ్రంగా దెబ్బతిన్న ఓ డ్రైవర్‌కు 13 నెలలపాటు ఇలిజారోవ్ చికిత్స, స్కిన్ గ్రాఫ్టింగ్ నిర్వహించి తిరిగి నడిచేలా చేసినట్లు వివరించారు. ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రికి వచ్చిన పలువురు రోగులను కూడా వైద్య బృందం కాపాడిందన్నారు. ఘోర ప్రమాదంలో తలకు గాయాలు, శరీరంలో 11 చోట్ల ఫ్రాక్చర్లతో వచ్చిన ఉపాధ్యాయురాలు రాధకు దశలవారీగా శస్త్రచికిత్సలు చేసి సాధారణ జీవితానికి తీసుకువచ్చామని తెలిపారు. అలాగే తీవ్ర దాడిలో గాయపడిన మరో రోగికి అత్యవసర చికిత్స అందించి ప్రాణాలు నిలిపినట్లు చెప్పారు. వంకర కాళ్లు, తీవ్రమైన మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న ప్రమీలకు టోటల్ నీ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స నిర్వహించి సాధారణంగా నడిచే స్థితికి తీసుకొచ్చామని పేర్కొన్నారు. ఈ విజయాలు తన ఒక్కరివి కావని, ఆసుపత్రిలోని వైద్యులు, నర్సులు,







ఫిజియోథెరపిస్టులు, సాంకేతిక సిబ్బంది, ఇతర ఉద్యోగుల సమిష్టి కృషి ఫలితమని డాక్టర్ లక్ష్మణ్ కుమార్ అన్నారు. విలేకరుల సమావేశంలో డాక్టర్ సుందర్ కళ్యాణ్, డాక్టర్ ఆదిత్య వర్మ, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం విడనాడాలి

**ఖమ్మం కార్పొరేషన్ మే 30 (జనంసాక్షి )**
కేంద్రం ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జాతీయ కమిటీ పిలుపుమేరకు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం నాడు అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన ప్రదర్శన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల వెంకటేశ్వరరావు. మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ మరియు నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందన్నారు. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తక్కువగా ఉన్నా ఇంధన ధరలు పెంచుతున్నారని పెట్రోల్ డీజిల్ గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలన్నారు. ఎస్.ఐ.ఆర్ పేరుతో తమ పార్టీని భిన్నిస్తున్న వారి ఓటు హక్కును కాలరాసే కుట్రలు చేయడం బీజేపీ నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం మానుకోవాలన్నారు. ఎస్.ఐ.ఆర్ ను రద్దు చేయాలన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇప్పటికే భారత ఆర్థిక రంగాన్ని, ప్రజల జీవన స్థితిగతులను చిన్నాభిన్నం చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని హితవు పలికారు. మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు పై తగిన సమయంలో ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సివై పుల్లయ్య జి రామయ్య ఆవుల అశోక్ బనీదెల వెంకయ్య మలీదు నాగేశ్వరరావు శిరోమణి ఝాన్సీ శోభ కే శ్రీను యాదగిరి నరసింహారావు లక్ష్మణ్ సుజాత లక్ష్మి రాకేష్ కే శ్రీను లెనిన్ రమేష్ చంటి తదితరులు పాల్గొన్నారు.




# నిధుల విడుదలకు హామీ ఇచ్చిన మున్సిపల్ కమిషనర్

**ఖమ్మం కార్పొరేషన్ మే 30 (జనంసాక్షి)**



ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థకు రూ.2.00 కోట్ల గ్రంథాలయ సెస్ నిధుల విడుదలకు మున్సిపల్ కమిషనర్ హామీఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థకు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వసూలు చేసిన గ్రంథాలయ సెస్ నిధులలో పెండింగ్‌లో ఉన్న మొత్తాన్ని విడుదల చేయాలని కోరుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ ఎం.డి. ఖాదర్ బాబా , కార్యదర్శి శ్రీమతి కె. కరుణ కుమారి, కార్యాలయ సిబ్బంది వి. అఖిల్, జె. భాస్కర్ రావులు ఖమ్మం మున్సిపల్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ పరిధిలోని కేంద్ర, శాఖ మరియు గ్రామీణ గ్రంథాలయాల నిర్వహణకు గ్రంథాలయ సెస్ ప్రధాన ఆదాయ వనరుగా ఉన్నందున పెండింగ్ నిధులను విడుదల చేయడం అత్యవసరమని వివరించారు. గ్రంథాలయాల నిర్వహణ, పాఠకులకు మెరుగైన సేవలు, మౌలిక వసతుల అభివృద్ధి కోసం నిధుల అవసరాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. వినతిపై సానుకూలంగా స్పందించిన ఖమ్మం మున్సిపల్ కమిషనర్, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న గ్రంథాలయ సెస్ నిధులలో రూ. 2.00 కోట్లను త్వరలోనే జిల్లా గ్రంథాలయ సంస్థ ఖమ్మం ఖాతాకు బదిలీ చేయనున్నట్లు హామీ ఇచ్చారు . మున్సిపల్ కమిషనర్ ఇచ్చిన హామీ పట్ల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా హర్షం వ్యక్తం చేస్తూ, గ్రంథాలయాల అభివృద్ధికి సహకరిస్తున్న మున్సిపల్ కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

### వాసిపాక ముత్తిలింగం రైతు సంఘం

**నాంపల్లి,మే 30 (జనంసాక్షి)**
కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వాసిపాక ముత్తిలింగం ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ఎస్కేయం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా రైతు పండించిన పంటకు మద్దతు ధర చట్టాన్ని పార్లమెంట్లో చేయాలని జస్టిస్ జేపీ గోషి, స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని నిరసన తెలుపుతూ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతుల ఇచ్చిన వాగ్దానాలను మరిచిపోయి మూడోసారి గద్దనెక్కిన బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని మండిపడ్డారు. ఎస్కేమ్ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో 13 నెలలు రైతులు తమ హక్కుల కోసం, పండించిన పంటకు మద్దతు ధరను చెల్లించాలని పార్లమెంటులో చట్టం చేయాలని ధర్నాలు నిర్వహించినా విషయాలను గుర్తు చేశారు. ఆరోజున బిజెపి ప్రభుత్వం రైతు ధర్నాకు భయపడి రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకుంటున్నామని చెప్పి మళ్ళీ మూడోసారి గద్దెనెక్కి ఆ చట్టాలను అమలు చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం వైఖరి స్పష్టం అవుతుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షుడు కోమ్ము లక్ష్మయ్య ,రాములు, వెంకటయ్య ముఖేష్ సైదులు తదితరులు పాల్గొన్నారు.





## డిమాండ్ల సాధన కోసం వీవోఏల సమ్మె కొనసాగింపు

### 18వ రోజుకు చేరిన నిరవధిక ఆందోళన

**అన్నపురెడ్డిపల్లి, మే 30 (జనంసాక్షి)**
అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో శ్రీ బాలాజీ మండల సమాఖ్య ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న వీవోఏలు (గ్రామ దీపికలు) తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 18వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వీవోఏలు మాట్లాడుతూ కనీస వేతనంగా నెలకు రూ. 26 వేల రూపాయలు చెల్లించాలని, హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని, అర్హులైన వీవోఏలను సీసీలుగా పదోన్నతి కల్పించాలని కోరారు. అలాగే జీవో నెం. 58లో ఉన్న లోపాలను సవరించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి సేవలందిస్తున్న తమకు సరైన గుర్తింపు, సంక్షేమం లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో జున్ను సత్యనారాయణ, శ్రీను, మహంకాళి సురేష్, కమల, కృష్ణవేణి, నాగమణి, సౌందర్య, సుజాతతో పాటు పలువురు వీవోఏలు పాల్గొన్నారు. వీవోఏల సమ్మెతో మండల కేంద్రంలో నిరసనల జోరు కొనసాగుతుండగా, ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుని తమ సమస్యలను పరిష్కరించాలని ఆందోళనకారులు కోరుతున్నారు.



## సిఐటియు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

**వలిగొండ, మే 30 (జనంసాక్షి)**
ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో సిఐటియు జెండా ను సిఐటి మండల కన్వీనర్ తుర్కపల్లి సురేందర్ ఆవిష్కరించడం జరిగిందిజరిగింది. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ 1970లో ఏర్పడిన ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు ఏర్పడ్డ నాటి నుండి నేటి వరకు కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు కొనసాగిస్తూ కార్మికులకు అండదండగా నిలుస్తుంది అని అన్నారు. ఈ లేబర్ కోల్డ్ లు రద్దు అయ్యే వరకు సిఐటియు గా అనేక పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం సిఐటి యు ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో హమాలి కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జర్నీ జంగయ్య గాడి పెళ్లి నరసింహ, ఐటి పాముల వెంకటేశం, వెంకటేశం, నరసింహ, ఇస్తారు, రాములు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీధి కుక్కల దత్తత కార్యక్రమం

**హాలియా మే 30 జనంసాక్షి**
గౌరవ నల్గొండ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలను సారం హాలియా పురపాలక సంఘంలో గౌరవ హాలియా మునిసిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అధ్యక్షతన ఘనంగా వీధి కుక్కల దత్తత కార్య క్రమం నిర్వహించబడింది. చింతల చంద్రారెడ్డి ఈ సందర్భంలో మాట్లాడుతూ, వీధి కుక్కల సంఖ్యను నియంత్రించడం ద్వారా ప్రజారోగ్య రక్షణ, రోడ్డు ప్రమాదాల తగ్గింపు మరియు పర్యా వరణ శుభ్రతకు విపరీత ప్రయోజనం ఉంటుం దని తెలిపారు. వీధి కుక్కల ప్రాబల్యాన్ని తగ్గించ డమే ఈ కార్యక్రమానికి ప్రధాన ఉద్దేశ్యంన్నారు. అలాగే, ప్రస్తుతం ఇంట్లో పెంపుడు కుక్కల వారికి తప్పనిసరిగా రేబిస్ వ్యాక్సినేషన్ (ఖీజీఎతివబ) జరిపించాలని ప్రజలకి సూచించారు. మునిసిపల్ కమిషనర్ కె. రవీంద్ర్ రెడ్డి తెలిపారు ? జంతు ప్రేమికులు తమ పెంపుడు జంతువులను వీధుల్లో వదిలిపెట్టకుండా పర్యవేక్షించాలని, పెంపుడు కుక్కలకు క్రమం తప్పకుండా వ్యాక్సినేషన్ చేయాలని ఆహ్వానించారు. అదనంగా, వీధి కుక్క కలిగించే సమస్యల్ని తెలికపరచేందుకు ఫ్యామిలీ ప్లానింగ్ (స్టెరిలైజేషన్) కార్యక్రమాలు సమం తీసుకుని చేపట్టనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో హాలియా మునిసిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్, స్థానిక వెటర్నరీ డాక్టర్ మహిపాల్ రెడ్డి, 2వ వార్డు కౌన్సిలర్ సలహాదారులు నకరికంటి సైదులు, 5వ వార్డు కౌన్సిలర్ సలహాదారులు చిట్టిపోలు కరుణాకర్, 9వ వార్డు కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు, కో-ఆప్షన్ సభ్యులు వర్కాల శేఖర్ రెడ్డి, చెన్ను రాజేశ్వరి, ఎండి. రషీద్, మునిసిపల్ సిబ్బంది మరియు మండల ప్రముఖులు పాల్గొన్నారు. హాలియా మునిసిపల్ కార్యాలయం ద్వారా త్వరలో ఈ కార్యక్రమానికి సంబంధించిన దత్తత ప్రక్రియ, వెటర్నరీ సేవల వివరాలు మరియు స్టెరిలైజేషన్ క్యాంపుల షెడ్యూల్ గురించి పౌరులకు తెలియజేయబడుతుంది.



## ప్రమాదాల నివారణను అరికట్టాలి :డి.ఎస్.పి శ్రీనివాస్ నాయుడు

**ఆలేరు మే 30 జనంసాక్షి**
నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ వాటిని నివారించేందుకు ప్రమాదాల ను అరికట్టించేందుకు అధికారులకు డి.ఎస్.పి శ్రీనివాస్ నాయుడు అవగాహన కల్పించారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో రఘునాథపురం రోడ్డు నుండి మంతపురి రోడ్డుకు వెళ్లే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నందు వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున ప్రమాదాల నివారణకు ఆర్ అండ్ బి అధికారులతో సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రమాదాల నివారణ కొరకు మున్సిపల్ శాఖల నుండి వెంటనే తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డిఎస్పి ప్రభాకర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ కృష్ణ, ఆలేరు సబ్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్, ఆర్ అండ్ బి ఏ ఈ కర్ణాకర్, మున్సిపల్ మేనేజర్ జగన్మోహన్, తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారతకు మరో అడుగు

## తాజ్‌పూర్‌లో 'మహిళా భవనం' నిర్మాణానికి శంకుస్థాపన

**భువనగిరి, మే28 (జనంసాక్షి)**
తాజ్‌పూర్ గ్రామంలో మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి దోహదపడే నూతన 'మహిళా భవనం' (ఖూ బిల్డింగ్) నిర్మాణానికి నేడు ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజల సమక్షంలో ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.
గ్రామ పంచాయితీకి మంజూరైన ఈ మహిళా భవనం మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, సామాజిక కార్యకలాపాల నిర్వహణకు కేంద్రంగా మారనుంది. ఈ సందర్భంగా సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్ మాట్లాడుతూ, మహిళల సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామ మహిళలు స్వయం సమృద్ధి దిశగా మరింత ముందుకు సాగేందుకు ఈ భవనం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓఖఆూ దినకర్, ఖఖీంఇ శ్యామ్ సుందర్ రెడ్డి, సామాజిక వేత్త డా. ర్యాకల శ్రీనివాస్ హాజరై మహిళా భవనం నిర్మాణం గ్రామ అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వరిగంటి కృష్ణ, పంచాయితీ కార్యదర్శి బి. నరేందర్, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, మహ్మద్ గాలిబ్ యాకూబ్, బొమ్మారపు రామకృష్ణ, బొమ్మారపు లక్ష్మి బాలరాజ్, బీట్కురి మహేష్, వరిగంటి మానస నాగరాజు, షేక్ అహ్మద్ పాల్గొన్నారు. అదేవిధంగా సంఘ బంధం అధ్యక్షురాలు వరిగంటి రమ్య, సభ్యులు గుల్వాని రమ్య, బొమ్మారపు శ్రీలత, ఎఃఐ బొమ్మారపు అనురాధతో పాటు వివిధ మహిళా సంఘాల



సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఇసుక దిబ్బకూలి రోజువారి కూలి మృతి

**కనగల్లు, మే 30 (జనంసాక్షి)**



బుడమర్లపల్లి గ్రామ శివారు ఇసుక వాగులో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కనగల్లు గ్రామానికి చెందిన పాలకూరి సునీత(45)టా క్టర్ కు ఇసుకను ఎత్తడానికి కూలికి వెళ్ళింది. ఇదే క్రమంలో టా క్టర్ల లో ఇసుకను నింపి ఇంటికి తిరుగు ప్రయాణమైన క్రమంలో అప్పటికే సొరంగం లాగా ఉన్నఇసుక క్వారీ సమీపంలో ఉన్న తన పార, టెంకెను వంగి తీసుకుంటున్న సమయంలో ప్రమాదవశాత్తు అకస్మాత్తుగా ఇసుక దిబ్బ సునీతపై కూలడంతో తోటి కూలీలు అప్రమత్తమై వెంటనేఆమెపై కూలిన ఇసుక దెబ్బను తొలగించి సునీత ను కాపాడుదామని ప్రయత్నం చేసిన ఊపిరాడక అప్పటికే చనిపోయింది. కూలీలు మట్టి దిబ్బలను తొలగిం చి మృతదేహాన్ని బయటకు తీసి పోలీసులకు సమాచారం చేరవేయడంతో సంఘటన స్థలమును చేరుకున్న ఎస్ఐ రాజీవ్ రెడ్డి వివరాలను సేకరించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలుసునీత భర్త యాదయ్యకు పక్షవాతం వచ్చి ఏ పనులు సరిగా చేసుకోరాదు , ఈమెకు ఇద్దరుఆడ కూతుర్లే తల్లిని తలుచుకుంటూ రోధిస్తున్న కూతుర్లను చూసి బంధువులు కంటతడి పెట్టారు.

## కౌన్సిలర్ చొరవతో డంపింగ్ యార్డ్ తొలగింపు

**ఖమ్మం రూరల్, మే 30 (జనంసాక్షి):**



ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాపురం శ్మశానవాటిక సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్‌ను 32వ వార్డు సిపిఐ కౌన్సిలర్ మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి చొరవతో శనివారం మున్సిపాలిటీ అధికారులు తొలగింపు చేపించారు. ఇక్కడిడంపింగ్ యార్డ్ కారణంగా శ్మశానవాటికకు అంత్యక్రియల కోసం వచ్చే ప్రజలు దుర్వాసనతో పాటు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే డంపింగ్ చెత్త వల్ల సమీపంలోని చెరువు నీరు కలుషితమవుతూ పర్యావరణానికి హాని కలుగుతోంది. ఈ సమస్యను కౌన్సిలర్ పలుసార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, ఎట్టకేలకు తొలగింపు జరిగి శ్మశానవాటిక పరిసరాలను పరిశుభ్రంగా మారింది. ఈ సందర్భంగా ప్రజల సమస్యను పరిష్కరించడంలో సహకరించిన మున్సిపల్ అధికారులకు కౌన్సిలర్ మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం

### ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్

**దేవరకొండ, మే 30 (జనంసాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆత్మగౌరవాన్ని పెంచే లక్ష్యంతో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని దేవరకొండ మునిసిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ, వైస్ చైర్ ప పర్సన్ జువేరియా అంజూమ్ తెలిపారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మెప్మా మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు మున్సిపల్ కౌన్సిలర్లు సమక్షంలో పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. 18 ఏళ్లు నిండి, ఫుడ్ సెక్యూరిటీ కార్డు కలిగిన ప్రతి మహిళకు చీర అందించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటివి మహిళల పేరుతోనే మంజూరు చేస్తున్నారని, వారి అభ్యున్నతికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. అర్హులైన వారందరికీ చీరలు పంపిణీ జరుగుతుందని హామీ ఇచ్చారు. జూన్ 200026 వరకు పట్టణంలోని 20 వార్డులలో కౌంటర్లు ఏర్పాటు చేసి మెప్మా రిసోర్స్ పర్సన్లు మరియు వార్డులకు కేటాయించిన అధికారుల ద్వారా పంపిణీ చేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిగతా కౌన్సిలర్లు కార్యాలయా సిబ్బంది, మెప్మా సంఘ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ సంఘాల సహాయకుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి : బి ఆర్ టి యూ

**నాంపల్లి,మే 30(జనంసాక్షి)**
మండల కేంద్రంలో గత 13 రోజులుగా గ్రామ సంఘాల సహాయకులు చేపడుతున్న సమ్మెకు మద్దతు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం నాయకులు బాషిపాక రాములు మాట్లాడుతూ వివోఏ లా న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, వివోఏ లకు కనీస వేతనం 20000 వేలు ఇవ్వాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, హెచ్ ఆర్ పాలసీ వర్తింపచేయాలి అని, అర్హులైన ప్రతి ఒక్కరికి సి సి లుగా పదోన్నతులు కల్పించాలని, అలాగే సాధారణ ఆరోగ్య భీమా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పట్టణ సర్పంచ్ నక్క చంద్రశేఖర్ గారు, సర్పంచులు కడారి శ్రీశైలం యాదవ్, నడింపల్లి యాదయ్య, నాయకులు సర్దార్ నాయక్, కర్నే యాదయ్య, మేకల దేవేందర్, నాంపల్లి సంజీవ, గౌరు కిరణ్, పచ్చిపాల ఆంజనేయులు, గంజి సంజీవ. హనుమంతు, మరియు వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి ఇబ్రహీం కు ఘనంగా వీడ్కోలు

**ములకలపల్లి మే 31 జనంసాక్షి :**



జగన్నాథపురం గ్రామపంచాయతీ సెక్రటరీ ఇబ్రహీం నాలుగున్నర సంవత్సరాలుగా ఇక్కడ విధులు నిర్వహించి అనపురెడ్డి పల్లి మండలం మర్రిగూడెం నకు బదిలీ అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవల స్మరించుకుంటూ శనివారం రైతు వేదికలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి గ్రామ ప్రజల సమక్షంలో ఘనంగా సన్మానించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ కుంజా వినోద్ మాట్లాడుతూ అందరితో మమేకమైన సెక్రటరీని కోల్పోవడం బాధాకరమైన విషయం అని అన్నారు. కానీ ఉద్యోగ ధర్మంలో బదిలీ సాధారణ ప్రక్రియ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈర్ల రామ్మోహన్ రావ్, వేముల మురళి, సురభి రాజేష్ , మరీదు నాగేశ్వరావు, కూరం రామకృష్ణ, ఉప సర్పంచ్ జలగం మాధవి, వార్డ్ మెంబర్ లు సోహైల్ పాషా, బొగ్గం జ్యోతి, పిడియాల వెంకటేశ్వర్లు, బైట వెంకటలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మొగరాలగుప్పలో మహిళా వారోత్సవాల ముగింపు కార్యక్రమం

**ములకలపల్లి మే 31 జనంసాక్షి:**
మండల పరిధిలోని మూకమామిడి గ్రామపంచాయతీ మొగరాలగుప్ప గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మూకమామిడి గ్రామపంచాయతీ సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి పాల్గొని మహిళా సంఘాల సభ్యులతో కలసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని స్వయం సహాయక సంఘాల్లో చేరని మహిళలను సంఘాల్లో చేర్చాలని, కిషోర బాలికలతో ప్రత్యేక సంఘాలను ఏర్పాటు చేసి వారికి సామాజిక,ఆర్థిక అంశాలపై పూర్తి అవగాహన కల్పించాలి అని మాట్లాడారు. బాల్య వివాహాలను అరికట్టాలని, బ్యాంకుల నుండి లింకేజీ అప్పులు తీసుకొని వడ్డీ లేని రాయితీ ప్రతి మహిళ పొందాలని అన్నారు. ప్రతి ఒక్కరు చెట్లు పెంచి పర్యావరణాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీ కే వెంకటేశ్వర్లు, వెదురు కన్సల్టెంట్ నిహారిక, వార్డు సభ్యులు కీసరి రాజ్ కుమార్,వివో అధ్యక్షురాలు కీసరి సుజాత, పొదుపు సంఘాల మహిళలు మరియు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## హాలియా క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**హాలియా జనంసాక్షి మే 30**
నెమలి శ్రీనివాసు కావ్య. సంస్థవారు మజ్జిగ పంపించడం హర్షనీయమని. హాలియా క్లబ్బు అధ్యక్షుడు పో.ట్టుముత్తు వెంకటేష్ అన్నారు. హాలియా క్లబ్బువారు. పాదాచారులకు వేసవిలో దాహం తీర్చేందుకు కూల్ వాటర్ పంపించేస్తున్నామని ఈ కార్యక్రమంలో బచ్చు వెంకన్న. సంతోషం ఉదయ్ నాగరాజు. పోలిశెట్టి మహేష్. రవీందర్ విశ్వనాథ్. వినోదు మహేష్. తదితరులు పాల్గొన్నారు.





# మే నెలలో 118 శాతం ఉత్పత్తి సాధించిన మణుగూరు ఏరియా

- ఎండ తీవ్రత వల్ల తగ్గిన ఉత్పత్తి..
- ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రాంచందర్
- డీజిల్ కొరతతో ఓబి వెలికితీతకు అంతరాయం




**మణుగూరు, మే 30 (జనంసాక్షి):** పెరిగిన ఉష్ణోగ్రత డీజిల్ కొరతతో కొంచెం ఉత్పత్తి తగ్గింది ఉద్యోగులు, కార్మికులు సమిష్టి కృషితో పనిచేస్తే వార్షిక లక్ష్యాన్ని చేరుకోవచ్చని మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచంద్ర పేర్కొన్నారు. శనివారం జీఎం కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు... మే నెలలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో రెండవ షిఫ్ట్ లో ఉత్పత్తి తగ్గుతోంది. ఏప్రిల్ మే నెలలో ఉత్పత్తికి ఎలాంటి ఆటకం కలగకుండా అనుకున్న లక్ష్యాన్ని చేరుకునే అనువైన పని దినాలు ఈ రెండు నెలలు లక్ష్యానికి మించి ఉత్పత్తి తీసే అవకాశం ఉంటుంది. మే నెలలో మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 9 లక్షల 55 వేల 500 టన్నులకు గాను 11 లక్షల 26 వేల 901 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించారు. అనగా 118 శాతం సాధించింది. ఏప్రిల్ నుంచి మే వరకు పోగ్రెస్సివ్ బొగ్గు ఉత్పత్తి 19 లక్షల 14 వేల టన్నుల లక్ష్యానికి గాను 21 లక్షల ,17 వేల 304 టన్నులు అనగా 111 శాతం సాధించింది. నెలలో సాదించిన బొగ్గు ఉత్పత్తి 103 శాతం. మే నెలలో 11 లక్షల 49 వేల 083 టన్నుల బొగ్గును రవాణా చేయటం ఏప్రిల్ నుంచి మే వరకు పోగ్రెస్సివ్ గా 21 లక్షల 52వేల 486 టన్నుల రవాణా చేశారు. మే నెలలో ఓవర్ బర్డెన్ డిపార్ట్ మెంటల్ గా 12 లక్షల క్యూబిక్ మీటర్లకు లక్ష్యానికి గాను 85 శాతం తో 10 లక్షల 18 వేల క్యూబిక్ మీటర్లు తీసారు.అలాగే ఏప్రిల్ నుంచి మే వరకు 24 లక్షల క్యూబిక్ మీటర్లకు గాను 20 లక్షల 86 వేలు క్యూబిక్ మీటర్లు అనగా 87 శాతం తీయటం జరిగిందన్నారు. పదవీ విరమణ,మెడికల్ ఉద్యోగులకు చెల్లింపులు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీయం శ్రీనివాసా చారి,ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్,రక్షణ డి వెంకటే రామారావు,ఎస్.రమేష్, ఏ జి ఎం (పర్సనల్) జి.శివ ప్రసాద్ , (సివిల్) డివై. సిఎంఓ జ్యోతిర్మయి , డిజిఎం (ఏరియా వర్క్ షాప్) టి. శ్రీకాంత్ , క్వాలిటీ హెచ్ఓడి నాగ రమేష్ , ఫైనాన్స్ మేనేజర్ పి. రమేష్, సీనియర్ ఎస్టేట్స్ అధికారిని కల్లేపల్లి స్వప్నా, సీనియర్ (ఐటి) ప్రోగ్రామర్ సాయిల సురేశ్, డివైఎస్ఈ(సివిల్) డివిఎస్ఎన్ ప్రవీణ్ , తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్ష

**ఖమ్మం కార్పొరేషన్,మే 30 (జనంసాక్షి)**
మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఇద్దరికి ఖమ్మం న్యాయస్థానం జైలు శిక్ష విధించిందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బెల్లం సత్యనారాయణ తెలిపారు. ఖమ్మం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఇటీవల చేపట్టిన ప్రత్యేక వాహన తనిఖీలలో ఇద్దరు వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారని, వారికి నిర్వహించిన బ్రెత్ అనలైజర్ పరీక్షల్లో అనుమతించిన పరిమితికి మించి ఆల్కహాల్ స్థాయిలు నమోదయ్యాయని తెలిపారు. ఈ కేసులను విచారించిన జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ (స్పెషల్ మొబైల్ కోర్టు), ఖమ్మం న్యాయమూర్తి శ్రీమతి బి. నాగలక్ష్మి ధారావత్ సాయి కి 15 రోజులు, యనాల అఖిల్ రెడ్డి 7 రోజుల సాధారణ జైలు శిక్ష విధించబడిందని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, ఇటువంటి చర్యలు ప్రాణాపాయ ప్రమాదాలకు దారి తీస్తాయని, ప్రజలు రహదారి భద్రతా నియమాలను పాటించి, మద్యం సేవించిన తర్వాత వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సూచించారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



**చండ్రుగొండ, మే 30 (జనంసాక్షి):**
చండ్రుగొండ లోని ఉపాధి హామీ కూలీలకు శనివారం బీఆర్ఎస్ నాయకులు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. మండల నాయకులు, టౌన్ పార్టీ అధ్యక్షులు, 2వ వార్డు సభ్యులు సూరా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చండ్రుగొండ గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలకు సుమారు 300 మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసి ఎండల తీవ్రత నుంచి ఉపశమనం కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు దారా వెంకటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ నరుకుల్ల సత్యనారాయణ, ఉద్యమ నాయకులు గాదె లింగయ్య, నరుకుల్ల వాసు, నరుకుల్ల అప్పాజీ, జానపాటి అనిల్, జగన్నాథం, పోతురాజు రాజా, తలారి నాగరాజు, కొండ్రు రాజు, అంబడికర్ర సుధీర్, కొండా వంశీ, యలమందల కిట్టు, సీపీఎం మండల కార్యదర్శి పెద్దిని వేణు తదితరులు పాల్గొన్నారు.ఉపాధి హామీ కూలీలకు ఎండాకాలంలో ఉపశమనం కలిగించేలా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.




## కల్లూరు లో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో డీజిల్ పెట్రోల్ ధరలు తగ్గించాలని నిరసన

**కల్లూరు మే 30 (జనంసాక్షి)**
ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియాఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ,వంట గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ కల్లూరు అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు ఆవులు వెంకన్న టి యు సి ఐజిల్లా నాయకులు కె పుల్లారావు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ,ధరలు విపరీతంగా పెంచడం వలన సామాన్య మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ,పెంచిన ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు., అంతర్జాతీయ మార్కెట్లో క్రూడల్ ఆయిల్ ధరలు తగ్గినా భారతదేశంలో ఆయిల్ ధరలు తగ్గించడం లేదని, పెట్రోల్ ,డీజిల్ వంట గ్యాస్ ధరలు పెరగటం వలన పేద, మధ్యతరగతి వర్గాలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టి యు సి ఐ కల్లూరు మండల హమాలి సంఘం నాయకులు పున్నయ్య, వీరయ్య, రావూరి వెంకటేశ్వర్లు, వెంకట్రావు, బాలాజీ ,వెంకటి కమల్ పాషా ,పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కలిసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి



**ఖమ్మం కార్పొరేషన్, కల్లూరు మే 30 (జనంసాక్షి)** శనివారం ఖమ్మం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ను సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల ప్రతిపాదనలు అందజేసి, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ, అమలు పై చర్చించారు. ప్రజలకు సంబంధించిన వివిధ సమస్యలను కలెక్టర్ కు ఎమ్మెల్యే వివరించారు.

## మెప్మా ఆధ్వర్యంలో ఉల్లాస్ పై అవగాహన

**చండూరు, మే30 (జనంసాక్షి):** మున్సిపల్ ఆఫీస్ పక్కన గల పి. ఆర్. గెస్ట్ హౌస్ నందు శనివారం మెప్మా అధ్వర్యంలో " ఉల్లాస్" (అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ) కార్యక్రమముపై నిరక్షరాస్య మహిళలకు మరియు వాలంటీర్ లకు అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ వాలంటీర్లుగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్ వాడి, ఆశా కార్యకర్తలు మరియు ఇతరులు ఎవరైనా బోధించుటకు ముందుకు రావాలని తెలియజేయడమైనది. ప్రధానంగా చదవడం, రాయడం సులభతరమైన పద్ధతిలోనే పుస్తకాలు ఉండటం జరిగిందని, వారికీ అనుకూలమైన సమయంలోనే చదువు చెప్పగలరు అని వాలంటరీలకు చెప్పడం జరిగింది.అలాగే మున్సిపల్ కమిషనర్ ఎల్ మల్లేశం మాట్లాడుతూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చుటకు వాలంటీరీగా ముందుకు వచ్చిన వాలంటీర్లకు అభినందనలు తెలుపుతూ ప్రధానంగా చదవడం, రాయడం నేర్పించాలని పేర్కొనటమైంది. "విద్యాదానం ? మహాదానం" అని ఇంకా ఎవరైనా ముందుకు వచ్చి ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ తెలియజేయడమైంది.ఇట్టి కార్యక్రమములో మెప్మా పిడి జి. శ్రీనివాసన్ , మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం, డి. ఎం.సి. కె. శివాజీ, మెప్మా టీ.ఎం.సీ. ఎన్. సరిత , వాలంటీర్లు మరియు మహిళలు పాల్గొనడం జరిగింది.



## ఘనంగా ఇబ్రహీం సెక్రటరీ వీడ్కోలు కార్యక్రమం

**అనపురెడ్డి పల్లి మే 30 (జనంసాక్షి)**
జగన్నాథపురం గ్రామపంచాయతీ సెక్రటరీ ఇబ్రహీం నాలుగున్నర సంవత్సరాలుగా ఇక్కడ విధులు నిర్వహించి అనపురెడ్డి పల్లి మండలం మర్రిగూడెం నకు బదిలీ అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవల స్మరించు కుంటూ శనివారం రైతు వేదికలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ కుంజా వినోద్ మాట్లాడుతూ అందరితో మమేకమైన సెక్రటరీని కోల్పోవడం బాధాకరమైన విషయం అని అన్నారు. కానీ ఉద్యోగ ధర్మంలో బదిలీ సాధారణ ప్రక్రియ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈర్ల రామ్మోహన్ రావ్, వేముల మురళి, సురభి రాజేష్ , మరీదు నాగేశ్వరావు, కూరం రామకృష్ణ, ఉప సర్పంచ్ జలగం మాధవి, వార్డ్ మెంబర్ లు సోహైల్ పాషా, బొగ్గం జ్యోతి, పిడియాల వెంకటేశ్వర్లు, బైట వెంకటలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జూన్ 1 న డిమాండ్స్ డే పాటిద్దాం

**ఖమ్మం కార్పొరేషన్, మే 30 (జనంసాక్షి)**
ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం లో విలీనం చేసే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని,విలీనం ప్రక్రియ లో రిజిస్టర్డ్ కార్మిక సంఘాల కు ప్రాతినిధ్యం కల్పించాలని, కార్మికులకు ఎటువంటి నష్టం లేకుండా విలీనం ప్రక్రియ ను త్వరగా పూర్తి చేయాలనీ తదితర డిమాండ్స్ వెంటనే పరిష్కారం చేయాలని"2026 జూన్ 1 న డిమాండ్స్ డే" పాటించాలని, ఆ రోజు ఉదయం నుండి డ్యూటీ కి వెళ్లే కార్మికులు ముద్రించిన డిమాండ్ బ్యాడ్జెస్ ను ధరించి విధులకు హాజరు కావాలని టి ఎస్ ఆర్ టి సి స్టాఫ్ ఒ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చింది. ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు . వీరాంజనేయులు అధ్యక్షతన ఆన్లైన్ లో జరిగింది. సమావేశం లో ఆర్టీసీ లో ప్రస్తుత పరిస్థితుల గురించి, యాజమాన్యం తో జరిగిన చర్చలు గురించి సమీక్షించింది . కార్మికులు ఐక్యంగా చేసిన 3 రోజుల సమ్మె సందర్భంగా ఆర్టీసీ ని ప్రభుత్వం లో విలీనం చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. అలాగే మిగిలిన సమస్యలు పై యాజమాన్యం చర్చలు జరుపుతుంది అని హామీ ఇచ్చింది. నెల రోజులు కాలం పూర్తి అవుతున్నా విలీనం పై ప్రభుత్వం ఒక్క అడుగు కూడా ముందుకు వేయక పోవడాన్ని సమావేశం తీవ్రంగా తప్పు బట్టింది.అలాగే యాజమాన్యం తో జరిగిన చర్చల లో కేవలం 5 సమస్యలు పైనే చర్చ జరిగిందని, మూడు మాత్రమే ఫైనల్ అయ్యాయని, అంగీకరించిన వాటిపై సర్క్యులర్ రావాల్సి ఉందని, దాంతో పాటు మరో మీటింగ్ ఎపుడు జరుగుతుందో ఇంకా స్పష్టత రాలేదని సమావేశం అభిప్రాయ పడింది.ప్రభుత్వం వెంటనే విలీనం ప్రక్రియ ప్రారంభించాలని,అందు కు అవసరం ఐన అన్ని చర్యలు తీసుకోవాలని, అన్ని రిజిస్టర్డ్ కార్మిక సంఘాల ను విలీనం కమిటీలో భాగస్వాములను చేయాలని, కార్మికులకు నష్టం జరగకుండా విలీనం క్రమం పూర్తి చేయాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఎస్ డబ్ల్యు ఎఫ్ అన్ని స్థాయిల కమిటీలు, నాయకులు డిమాండ్స్ డే పిలుపును జయప్రదం చేసేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సమావేశం పిలుపు ఇచ్చింది.

**డిమాండ్స్ :**
విలీన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి.కార్మికులకు నష్టం లేకుండా విలీనం చేయాలి. విలీన కమిటీలో అన్ని రిజిస్టర్డ్ కార్మిక సంఘాలను భాగస్వాములను చేయాలి.రిటైర్డ్ కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి.అలవెన్స్ ల పెంపుదలపై వెంటనే సర్క్యులర్ విడుదల చేయాలి. జూనియర్ అసిస్టెంటుతో సహా అన్ని రకాల ప్రమోషన్స్ ను వెంటనే ఇవ్వాలి.

# కేంద్ర ప్రభుత్వం పేదల కోసం కాకుండా సంపన్నుల కోసం పని చేస్తుంది - నంబు రాజన్

**వికలాంగుల చట్టాలను మార్చాలనే కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికోడతాం**

**పెన్షన్స్ లో కేంద్ర ప్రభుత్వం వాటా 5000 లకు పెంచాలి**

**కార్పొరేట్, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్త ఉద్యమం**

**పెట్టుబడిదారుల మీద ఉన్న ప్రేమ పేదలపై ఎందుకు లేదు?**

**కేంద్ర ప్రభుత్వ విధానాలపై దేశ వ్యాప్త ప్రచారద్యమం -**

**ఎన్‌పిఆర్‌డి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నంబు రాజన్**




**యాదగిరిగుట్ట మే 30 (జనంసాక్షి)**
వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలో జరుగుతున్న శిక్షణ తరగతుల సందర్భంగా శనివారం రోజు విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నంభు రాజన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలో హిందుత్వ మతోన్మాద విధానాలను అమలు చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పేదల కోసం కాకుండా సంపన్నుల కోసం పని చేస్తుందని అన్నారు. ప్రజల సంపద పెట్టుబడిదారులకు కట్టబెట్టే హక్కు కేంద్ర ప్రభుత్వానికి ఎక్కడిదని అన్నారు. దేశ సార్వభౌమాదికారాన్ని అమెరికా సామ్రాజ్యవాధులకు కట్టాబేడుతూ దేశ భక్తి గురించి మాట్లాడుతున్నారని అన్నారు. ఆయిల్ ఉత్పత్తులపై ఎందుకు పన్నులు విధించడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కోసం ఉన్న అనేక చట్టాలను రద్దు చేయడంతో పాటు సవరణలు చేస్తుందని అన్నారు. నిధులు కేటాయించకుండా అందరికి యుడిఐడి జఆఎఆ కార్డ్స్ ఇవ్వడం ఎలా సాధ్యం అవుతుందని అన్నారు. దేశ వ్యాప్తంగా 15 లక్షల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. వికలాంగులకు సహాయ పరికరాల పంపిణి కోసం ఉన్న పథకానికి నిధులు ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. ప్రతి వికలాంగునికి అంత్యోదయ రేషన్ కార్డ్స్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా 300 రూపాయలే ఉందని, పెరుగుతున్న ధరల వలన 300 రూపాయలతో వికలాంగుల కుటుంబలు ఎలా బ్రతుకుతాయాన్ని అన్నారు. వైకల్య ధ్రువీకరణ పత్రాల జారీ కోసం నిబంధనలు ఎందుకు కఠిన తరం చేశారాని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు వికలాంగుల పాలిట శాపంగా మారినాయని అన్నారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం అమల్లోకి వచ్చి 10 ఎండ్లు అవుతున్న చట్టాన్ని అమలు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. సామూహిక ప్రాంతాలను అవరోధ రహితంగా మార్చాలని ప్రవేశ పెట్టిన పథకం అమలులో ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. చట్టంలో పేర్కొన్న ఉచిత విద్యా, రిజర్వేషన్స్ అమలు కావడం లేదని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో వికలాంగులకు ఎందుకు రిజర్వేషన్ అమలు చేయడం లేదని అన్నారు. దేశంలో మానసిక అనారోగ్యం కలిగిన వారి సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతున్న కేంద్ర ప్రభుత్వనికి మానసిక ఆరోగ్య సంరక్షణ ప్రభుత్వం బాధ్యత కదా అని అన్నారు. వికలాంగుల విద్యా, పునరావాసం కోసం ఉన్న నేషనల్ ఇన్స్టిట్యూట్ను రద్దు చేయడానికి కేంద్రం కుట్రలు చేస్తుందని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి విబిజి రామ్‌జి చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. ఇది గ్రామీణ పేదలపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. 2013 లో నరేగా పథకంలో వికలాంగులు తేలిక పాటి పనులు చేయాలని నిర్ణయం చేసిందని కొత్త చట్టంతో వికలాంగులకు తీవ్ర నష్టం జరిగితుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై దేశ వ్యాప్తంగా ప్రచారోధ్యమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని అన్నారు పెన్షన్ పెంచకుండా ఉన్న పెన్షన్స్ తీసివేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి మాటలు తప్ప చేతలు లేవని అన్నారు. సహాయ పరికరాల పంపిణి చేయడంలో కాలయాపన ఎందుకు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి, ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్ సాధన కోసం పోరాటాలు చేస్తామని అన్నారు. ప్రయివేట్ విద్యా సంస్థల్లో వికలాంగులకు, వారీ పిల్లలకు 5 శాతం సీట్స్ ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెన్షన్ పెంపు, ఉచిత బస్ పాస్ సాధన కోసం ఉద్యమానికి వికలాంగులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉపేందర్, సహాయ కార్యదర్శి జె రాజు, భువనగిరి జిల్లా అధ్యక్షులు సూరపంగా ప్రకాష్, కోశాధికారి లలితలతో వివిధ జిల్లాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ జనార్ధన్ మాతృమూర్తి మృతి నల్లమోతు సిద్దార్ధ పరామర్శ

**మాడుగులపల్లి, మే 30 ( జనంసాక్షి):**
మాడుగులపల్లి మండలం బొమ్మకల్ గ్రామ మాజీ సర్పంచ్ చింతమల్ల జనార్ధన్ మాతృమూర్తి వెంకమ్మ (80) శనివారం మృతి చెందారు ఆమె మరణవార్త తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ యువనాయకులు నల్లమోతు సిద్ధార్థ బొమ్మకల్ గ్రామానికి చేరుకుని వెంకమ్మ పార్థివదేహాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఆమె భౌతికకాయంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం చింతమల్ల కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకమ్మ గారి మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరారు దివంగత వెంకమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మారుతి వెంకట్ రెడ్డి, చింతమల్ల మోహన్, నక్క సైదులు, పెరుమాళ్ళ వినయ్, బొమ్మకంటి మల్లేష్, నూకపంగా మనోజ్, గడ్డం కరుణాకర్ రెడ్డిలతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొని నివాళులర్పించారు.

## అమ్మ మాట విందాం అంగన్ వాడి బాట పడదాం

**పెద్దవూర మే 30 జనంసాక్షి**



పిల్లల భవిష్యత్తు వారి బాల్య దశలోనే నిర్మితమవుతుందని అంగన్వాడి సూపర్వైజర్ శశికళ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో అంగన్వాడి టీచర్ల సమావేశంలో మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులు క్రమం తప్పకుండా పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు తీసుకెళ్లాలని, అంగన్వాడి కేంద్రాలు చిన్నారులకు పోషకాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సంరక్షణ మరియు మానసిక వికాసానికి అవసరమైన సేవలను అందిస్తాయని అన్నారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు అంగన్వాడిల ద్వారా చేరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ మంగమ్మ, వసుంధర, శ్రీదేవి, కల్పన, విజయలక్ష్మి,నరసమ్మ, జ్యోతి,కుసుమతదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు అండ సిఐటియు జెండా

**కార్మిక హక్కుల పరిరక్షణ కై పోరాటం చేద్దాం: సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు**



**కోదాద( జనంసాక్షి):**
కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ ప్రజాస్వామ్య విలువల రక్షణ మత సామ్రాజ్య పరిరక్షణ సామాజిక న్యాయం సాధన అనే మహత్ర లక్ష్యంతో 1970 మే 30న ఏర్పడిన సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ దేశ కార్మిక ఉద్యమ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు అన్నారు. కోదాడ పట్టణంలో సిఐటియు ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వివిధ ప్రాంతాలలో సిఐటియు జెండా ఆవిష్కరణలు చేయడం జరిగింది. అనంతరం ముత్యాలు మాట్లాడుతూ 1970 మే 30న ఏర్పడిన సిఐటియు నాటి నుండి నేటి వరకు కేవలం వేతనాల పెంపు నియమాల పరిరక్షణ కోసం మాత్రమే కాకుండా, కార్మిక వర్గాన్ని సమాజ మార్పు దిశగా చైతన్య పరిచే శక్తిగా ఎదిగింది. దేశ రాజకీయాలు ఆర్థిక విధానాలు సామాజిక మార్పులపై అవగాహన కలిగి ఉండాలని భావించి కార్మికులలో రాజకీయ చైతన్యం పెంపొందించడంలో సిఐటియు ప్రత్యేక పాత్ర పోషించిందని వారన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరిచే ప్రైవేటీకరణ ప్రజా సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించే కార్పొరేటీకరణకు ఉద్యోగ భద్రతను దెబ్బతీసే లేబర్ కోడ్స్ వాటి రూల్స్ కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ విధానాల ద్వారా కార్మిక వర్గాన్ని అసంఘటితంగా మార్చే కుట్రలకు వ్యతిరేకంగా సిఐటియు నిరంతరం పోరాటాలు సాగిస్తుందని దేశంలో రాష్ట్రంలో సంఘటిత సంఘటన కార్మికులకు సిఐటియు జెండ అండగా ఉంటుందని అన్నారు. ఈ నేపథ్యంలో సిఐటియు ఆవిర్భావ రోజు ఒక విజ్ఞాపిక దిన మాత్రమే కాదు అది భవిష్యత్తు పోరాటాలకు దిశా నిర్దేశం చేసే రోజు ఈరోజు ప్రతి కార్మికుడు ఒక ప్రతిజ్ఞ చేయాల్సిన రోజు కార్మిక వర్గ ఐక్యతను బలోపేతం చేసేందుకు యావత్ కార్మిక వర్గం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు ఎం రామారావు, కొలికపంగు వెంకటేశ్వర్లు, శరభంద రెడ్డి, సిద్దెల రాంబాబు సత్తిరెడ్డి బి శ్రీనివాస్ ఇటికల శేషయ్య కొండయ్య వెంకన్న లక్ష్మి, తిరపయ్య, బొల్లం సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తాం

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తామని అంగన్వాడి టీచర్లు ఆకుల రజని, ఇట్టిమల్ల రేణుక లు అన్నారు. అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం అంగన్వాడి కేంద్రం 5 , 7 పరిధిలోని విద్యార్థుల ఇండ్ల వద్దకు వెళ్లి అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులను చేర్పిస్తే పొందే ప్రయోజనాల గురించి అంగన్వాడి టీచర్లు వివరించారు. ప్రతిరోజు కేంద్రానికి వచ్చే విద్యార్థులకు ఆటపాటలతో పాటు నాణ్యమైన విద్యను, ఉదయాన్నే ఉడకబెట్టిన గుడ్డును, పౌష్టికాహారాలతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తామని, ఎన్నో పోషకాలతో కూడిన మురుకులు స్నాక్స్ అందిస్తామన్నారు. పిల్లలకు మంచి విద్యాబోధన అందిస్తామన్నారు. విద్యార్థులను జూన్ 1వ తారీకు నుండి పాఠశాలకు పంపించాలని కోరారు.



# మహిళా సాధికారతే లక్ష్యం

## పోచంపల్లిలో జి.ఆర్.సి సెంటర్ ప్రారంభం

**భూదాన్ పోచంపల్లి, మే 30 (జనం సాక్షి):**
పట్టణ కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99వ రోజు కార్యక్రమంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా సంఘాలకు ప్రాధాన్యం ఇస్తూ, కుటుంబాల్లో జెండర్ సమానత్వం పెంపొందించడం, మహిళల సమస్యల పరిష్కారం లక్ష్యంగా మండల మహిళా కేంద్రంలో జి.ఆర్.సి సెంటర్‌ను తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా మహిళా అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం ఎస్సై లైలా, ఏపీఎం తౌరియా నాయక్, ఏపీఓ కృష్ణమూర్తి, సర్పంచ్‌లు పక్కీరు లతా నర్సిరెడ్డి, సామ రవీందర్ రెడ్డి, మచ్చ శ్రీనివాస్, మండల సమాఖ్య అధ్యక్షురాలు పారిజాత, కోశాధికారి లాస్య, సీసీలు కే మల్లేష్, వసంత లక్ష్మి, ఎంఎస్ఏ భార్గవి, వివోఏలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# రిజిస్ట్రేషన్ల కోసం గంటల తరబడి వేచి ఉన్న అర్జీదారులు

## సమయం ముగిసినా కలకలాడుతున్న సబ్-రిజిస్ట్రార్ (తాసిల్దార్) ఆవరణ






**మాడుగులపల్లి, మే 30( జనంసాక్షి):** మండల కేంద్రంలోని తాసిల్దార్ (జాయింట్ సబ్–రిజిస్ట్రార్) కార్యాలయం శనివారం రాత్రి వేళ దాటినప్పటికీ జనాలు, డాక్యుమెంట్ రైటర్లతో కలకలాడింది సాధారణంగా కార్యాలయ వేళలు ముగియగానే నిశ్శబ్దంగా మారే ప్రాంగణం, నేడు ఆలస్యమైనా కొనుగోలుదారులు, అమ్మకందారుల రాకపోకలతో సందడిగా కనిపించింది. మండలంలోని వివిధ గ్రామాల నుండి భూముల రిజిస్ట్రేషన్ల నిమిత్తం వచ్చిన ప్రజలు గంటల తరబడి కార్యాలయం వద్దే వేచి ఉండాల్సి వచ్చింది స్లాట్లు బుక్ చేసుకున్న సమయానికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తికాకపోవడం, సర్వర్ నెమ్మదించడం లేదా సర్టిఫికెట్ల పరిశీలన ఆలస్యం కావడం వల్లే ఈ పరిస్థితి నెలకొన్నట్లు తెలుస్తోంది దూర ప్రాంతాల నుండి సాక్షులతో సహా వచ్చిన ప్రజలు, పనులు పూర్తి కాకపోవడంతో రాత్రి వేళైనా కార్యాలయ ఆవరణలోనే ఉండిపోయారు అధికారిక సమయం ముగిసినప్పటికీ, రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రక్రియను పూర్తి చేసేందుకు అధికారులు, సిబ్బంది సీట్లలోనే ఉండి విధులు నిర్వహించారు.

అయితే, రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో రోజురోజుకూ పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా సాంకేతిక సౌకర్యాలను మెరుగుపరచాలని, ప్రజలు రాత్రి వరకు వేచి ఉండే పరిస్థితి రాకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై తాసిల్దార్ కు ఫోన్ ద్వారా వివరణ కోసం ఫోన్ చేయగా స్పందించకపోవడం గగనార్హం ఒక్కొక్క రిజిస్ట్రేషన్ కు ధరణి ఆపరేటర్ 1500 తీసుకుంటున్నట్టుగా విశ్వసనీయమైన సమాచారం. రిజిస్ట్రేషన్ చేసుకున్న అర్జీ దారులు చెప్పిన విషయం.

# ధర్వేశిపురం ఎల్లమ్మ సన్నిధిలో ఘనంగా ఊట్కూరు హర్షిత్ రెడ్డి జన్మదిన వేడుకలు

### ముఖ్య అతిథిగా హాజరై ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి



**గుర్రంపోడు, మే 30 (జనంసాక్షి):** నల్లొండ జిల్లా కనగల్ మండలం ధర్వేశిపురం గ్రామ పరిధిలోని ప్రసిద్ధ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పుణ్యక్షేత్రం శనివారం ఆధ్యాత్మిక కోలాహలంతో పాటు రాజకీయ, సామాజిక ప్రముఖుల కలయికకు వేదికైంది. మండల పరిధిలోని ప్రముఖ నాయకులు ఊట్కూరు పుల్లారెడ్డి కుమారుడు ఊట్కూరు హర్షిత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆలయ ప్రాంగణంలో కుటుంబ సభ్యులు, అభిమానులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హర్షిత్ రెడ్డి రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. తరలివచ్చిన ముఖ్య నాయకులు:ఈ పుట్టినరోజు వేడుకలకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. హర్షిత్ రెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు మునుకుంట్ల రాజేష్ రెడ్డి, మేకల రఘుపతి రెడ్డి, చారి, మరియు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొని హర్షిత్ రెడ్డికి శుభాకాంక్షలు అందజేశారు. మక్కాపల్లి గ్రామ ప్రజలు, యువకులు, మరియు కనగల్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ శ్రేణులు, పుల్లారెడ్డి గారి శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వేడుకలను విజయవంతం చేశారు. వచ్చిన అతిథులందరికీ ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక అల్పాహార, భోజన వసతులను ఏర్పాటు చేశారు.



### మహిళల సమస్యల పరిష్కారానికి

# ముందడుగు జెండర్ రిసోర్స్ సెంటర్

### డిఆర్ డిఓ పిడి శేఖర్ రెడ్డి

**దేవరకొండ, మే 30(జనంసాక్షి)** మహిళల సాధికారికతకు కృషి చేయడమే కాకుండా వారికి ఏ సమస్య వచ్చినా అండగా నిలిచేందుకు ప్రభుత్వం జెండర్ రిసోర్స్ సెంటర్లను చేపడుతుందని డిఆర్ డిఓ పిడి శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. 99 రోజుల ప్ర ప్రణాళికలో భాగంగా ప్రజా పాలన ప్రగతి నివేదిక సందర్భంగా డిఆర్డిఏ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ( సెర్ప్ )ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుటుంబ సలహా కేంద్రం( జెండర్ రిసోర్స్ సెంటర్) ను పట్టణంలో మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో శనివారం ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలు, సమాజంలో చోటు చేసుకుంటున్న పలు ఘటనాలతో అతివలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కలత చెందడం మినహా ఎవరికి చెప్పుకోలేక వారిలో వారే కుమిలిపోయి మానసికంగా కుంగి పోతున్నారని తెలిపారు. ఇలాంటి వారందరికీ జెండర్ రిసోర్స్ సెంటర్ ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. సమాజంలోని స్త్రీలు ఎవరైనా సరే ఈ కేంద్రాన్ని ఆశ్రయించి సాయం పొందవచ్చునని అన్నారు. అన్యాయానికి గురైన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి సమస్యకు పరిష్కారం లభించే విధంగా సహకారం అందిస్తారని వివరించారు. కుటుంబ సమస్యలు, మహిళల హక్కులు, లింగ వివక్ష, గృహహింస, ఆరోగ్యం, పోషకాహారం పై ఉచితంగా న్యాయ, మానసిక సలహాలు అందించడమే ఈ కేంద్రం ముఖ్య ఉద్దేశమని తెలిపారు, బాధితులు నేరుగా వచ్చి సేవలు పొందవచ్చునని సూచించారు. అలాగే 72 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా మంజూరైన చెక్కును అందజేశారు. అనంతరం జెండర్ కమిటీ సభ్యులను, మండల సమాఖ్య ఓబీలను, వివో ఏ లను సన్మానించారు. అంతకు ముందు స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి కోదాడ జడ్చర్ల జాతీయ రహదారి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దానియేలు, సీఐ వెంకట్ రెడ్డి, సెర్ప్ పీఎం లింగం గౌడ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి, ఏపీఎం విజయలక్ష్మి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొర్ర రామ్ సింగ్ నాయక్, సిడిపిఓ చంద్రకళ, సీసీలు, జెండర్ కమిటీ సభ్యులు, వివో ఏలు, మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత



**అడ్డగూడూరు, మే 30 (జనం సాక్షి ):** అడ్డగూడూరు మండల పరిధిలోని కోటమర్తి గ్రామానికి చెందిన చిప్పలపల్లి నాగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి భార్య యశోదకు రెండు కళ్ళు కనిపించవు.ఆ కుటుంబ దీనస్థితిని తెలుసుకుని చలించిపోయిన 2005-2006 అడ్డగూడూరు జెడ్పీహెచ్ఎస్‌లో పదవ తరగతి చదువుకున్న క్లాస్‌మేట్స్ అందరూ కలిసి రూ.50,000 ఆర్థిక సాయాన్ని సేకరించారు. శనివారం కోటమర్తి గ్రామంలోని యశోద ఇంటికి వెళ్లి ఆ మొత్తాన్ని అందజేసి, ఆమె కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. "మేమంతా ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటాం" అని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా యశోద మాట్లాడుతూ "కష్టకాలంలో నాకు ఆర్థికంగా, మనోధైర్యంగా చేయూతనిచ్చిన నా క్లాస్‌మేట్స్ అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు" అని తెలిపారు.గ్రామస్తులు, స్థానికులు స్పందిస్తూ పదవ తరగతి మిత్రుల సేవా భావాన్ని అభినందించారు. స్నేహానికి, మానవత్వానికి నిదర్శనంగా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బాలెంల సైదులు, తుప్పతి బీరప్ప, చిప్పలపల్లి నాగరాజు, బాలెంల నరేష్, దప్పు వెంకన్న, పోలేపాక ఉపేందర్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై వివక్ష సహించం.. చట్టప్రకారం కఠిన చర్యలు

## డి వి ఎం సి సభ్యులు బర్రె సుదర్శన్

**భువనగిరి, మే 30 (జనంసాక్షి) :** దళితులపై కుల వివక్ష, అంటరానితనం పాటించడం రాజ్యాంగ విరుద్ధమే కాకుండా చట్టప్రకారం శిక్షార్హమైన నేరమని, అలాంటి ఘటనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బర్రె సుదర్శన్ స్పష్టం చేశారు. శనివారం భువనగిరి మండలం చీమల కొండూరు గ్రామంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రభుత్వం ప్రతి నెల చివరి రోజున పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. సామాజిక సమానత్వం సాధించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భువనగిరి డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణ్ మాట్లాడుతూ, గ్రామాల్లో కుల వివక్ష, అంటరానితనం వంటి చర్యలు చట్టపరంగా నేరాలని, వాటిని ప్రోత్సహించిన వారిపైనా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ మాట్లాడుతూ, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. బడి ఈడు పిల్లలు పాఠశాలకు దూరంగా ఉండటం కూడా బాలల హక్కుల ఉల్లంఘనగానే పరిగణించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దళితుల అభ్యున్నతికి విద్యే ప్రధాన ఆయుధమని, చదువు ద్వారానే సామాజిక, ఆర్థిక సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. సమావేశంలో గ్రామానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణ్, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్, పోలీస్ శాఖ ప్రతినిధి వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ వద్దే హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శి ఈరబోయిన చంద్రయ్య, గ్రామ పాలన అధికారి బొట్ల రమేష్, వైద్య శాఖ అధికారులు దివ్య, పుష్ప, అంగన్‌వాడీ టీచర్ రాజ్యలక్ష్మి, గ్రామస్తులు లక్ష్మీ నర్సయ్య, రమేష్, పాండు, దేవయ్య, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు జర్నలిజం



## నిజాన్ని నిర్భయంగా చెప్పే కలంశక్తి

సమాజంలో జరిగే ప్రతి సంఘటనను ప్రజలకు చేరవేసే వేదిక జర్నలిజం. ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడం, ప్రజాప్రతినిధులను ప్రశ్నించడం, అవినీతిని వెలికితీయడం, సామాజిక మార్పుకు దోహదపడడం వంటి కీలక బాధ్యతలను జర్నలిజం నిర్వహిస్తుంది. అందుకే ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిజాన్ని "నాలుగో స్థంభం"గా అభివర్ణిస్తారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు సమాచారం తెలుసుకునే హక్కు ఉంది. ఆ హక్కును కాపాడే సాధనమే మీడియా. గ్రామంలో తాగునీటి సమస్య నుంచి దేశ భద్రత వరకు, రైతు కష్టాల నుంచి పార్లమెంట్ చర్చల వరకు ప్రతి అంశాన్ని ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తారు. అధికార యంత్రాంగం పనితీరును పర్యవేక్షిస్తూ, ప్రజల తరఫున ప్రశ్నిస్తూ సమాజానికి అద్దం పట్టే బాధ్యతను మీడియా నిర్వర్తిస్తుంది. జర్నలిజం చరిత్ర భారతదేశంలో స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో జర్నలిజం అత్యంత కీలక పాత్ర పోషించింది. బ్రిటీష్ పాలనలో ప్రజల్లో జాతీయ చైతన్యం పెంచేందుకు పత్రికలు ఒక ఆయుధంగా పనిచేశాయి. మహాత్మా గాంధీ, బాలగంగాధర్ తిలక్ వంటి నాయకులు పత్రికల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించారు. తెలంగాణలో కూడా ప్రజా ఉద్యమాలు, సామాజిక సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా ముఖ్య పాత్ర పోషించింది. ఒకప్పుడు వార్తల కోసం ప్రజలు మరుసటి రోజు ఉదయం పత్రిక కోసం ఎదురుచూసేవారు. ఆ తర్వాత రేడియో, టెలివిజన్ వచ్చాయి. ఇప్పుడు డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్‌లోనే క్షణాల్లో వార్తలు అందుబాటులోకి వస్తున్నాయి. సోషల్ మీడియా, వెబ్ మీడియా, యూట్యూబ్ ఛానళ్ల ప్రభావంతో వార్తల ప్రసారం వేగవంతమైంది. సాంకేతికత జర్నలిజాన్ని మరింత విస్తరించినప్పటికీ, అదే సమయంలో కొత్త సవాళ్లను కూడా తెచ్చింది. వార్తలను ముందుగా అందించాలనే పోటీలో కొన్నిసార్లు వాస్తవ నిర్ధారణకు తక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఫేక్ న్యూస్, తప్పుడు ప్రచారాలు, సోషల్ మీడియా వదంతులు సమాజాన్ని తప్పుదోవ పట్టించే ప్రమాదం పెరిగింది. జర్నలిస్టు బాధ్యత జర్నలిస్టు కేవలం వార్తలు రాసే వ్యక్తి మాత్రమే కాదు. సమాజ సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారం చూపే దిశగా చర్చను ముందుకు తీసుకెళ్లే వ్యక్తి. ప్రజల గొంతుకగా నిలిచి వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే వారధి. ఒక మంచి జర్నలిస్టుకు నిజాయితీ, నిష్పాక్షికత, ధైర్యం, సామాజిక బాధ్యత అత్యంత అవసరం. ప్రజా సమస్యలపై నిరంతరం కథనాలు ప్రచురించడం ద్వారా అనేక గ్రామాలకు రహదారులు, తాగునీటి సౌకర్యాలు, విద్యుత్, వైద్య సేవలు అందిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. చిన్న వార్తగా ప్రారంభమైన అనేక అంశాలు పెద్ద చర్చలకు దారి తీసి ప్రభుత్వాలను చర్యలు తీసుకునేలా చేశాయి.

### గ్రామీణ జర్నలిజం ప్రాధాన్యత

గ్రామీణ ప్రాంతాల్లో జర్నలిజం మరింత కీలకం. పట్టణాల్లో వార్తలు సులభంగా వెలుగులోకి వస్తాయి. కానీ గ్రామాల్లోని సమస్యలు చాలాసార్లు బయటకు రావు. అలాంటి సందర్భాల్లో గ్రామీణ విలేకరులు ప్రజల కష్టాలను ప్రపంచానికి తెలియజేస్తారు. రైతుల సమస్యలు, తాగునీటి కొరత, పాఠశాలల దుస్థితి, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలను వెలుగులోకి తీసుకురావడంలో గ్రామీణ జర్నలిస్టుల పాత్ర అమూల్యం. సవాళ్లు మరియు భవిష్యత్తు నేటి జర్నలిజం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. వార్తల కంటే వేగానికి ప్రాధాన్యత పెరగడం, ఫేక్ న్యూస్ విస్తరణ, ఆర్థిక ఒత్తిళ్లు, సోషల్ మీడియా ప్రభావం వంటి అంశాలు మీడియా విశ్వసనీయతకు పరీక్షగా నిలుస్తున్నాయి. అయినప్పటికీ నిజం కోసం పోరాడే జర్నలిస్టులు సమాజానికి ఆశాకిరణాలుగా నిలుస్తున్నారు. భవిష్యత్తులో కృత్రిమ మేధస్సు (ఎఐ), డిజిటల్ టెక్నాలజీ జర్నలిజాన్ని మరింత మార్చనున్నాయి. అయినప్పటికీ ఒక అంశం మాత్రం ఎప్పటికీ మారదు. అది నిజాన్ని ప్రజల ముందుకు తీసుకురావాలనే జర్నలిజం ధర్మం. జర్నలిజం కేవలం ఒక వృత్తి కాదు. అది సమాజానికి సేవ చేసే బాధ్యత. ప్రజల సమస్యలకు గొంతుక, ప్రజాస్వామ్యానికి రక్షకుడు, అధికారాన్ని ప్రశ్నించే శక్తి, సమాజానికి మార్గదర్శి. నిజం కోసం నిరంతరం పోరాడే కలం ఉన్నంతకాలం ప్రజాస్వామ్యం బలంగా ఉంటుంది. "నిజాన్ని రాయడం జర్నలిస్టు ధర్మం... ప్రజల తరఫున ప్రశ్నించడం

# వీధి కుక్కలు, కోతుల బెడదపై బీఆర్ఎస్ ఆగ్రహం

**మెప్మా విభాగంలో అవినీతి ఆరోపణలపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం**

**భువనగిరి, మే30 (జనంసాక్షి):**
పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న వీధి కుక్కలు, కోతుల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అయినప్పటికీ మున్సిపల్ పాలకవర్గం, అధికారులు తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని భువనగిరి పట్టణ బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఈ మేరకు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు కలిసి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఇటీవల తారకరామనగర్‌లో ఓ బాలుడు కుక్కల దాడికి గురై కన్ను కోల్పోయాడని, హౌసింగ్ బోర్డు కాలనీలో మరో బాలుడు తీవ్రంగా గాయపడిన ఘటనలు చోటుచేసుకున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం విచారకరమన్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ సమస్యపై అత్యవసర సమావేశం నిర్వహించి తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. వీధి కుక్కల నియంత్రణపై సుప్రీంకోర్టు కూడా మార్గదర్శకాలు జారీ చేసిన నేపథ్యంలో, భువనగిరి పట్టణంలోని 35 వార్డుల్లో కుక్కలు, కోతులను వెంటనే పట్టుకునే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలోని మెప్మా విభాగంలో భారీ అవినీతి జరిగిందన్న ఆరోపణలు చాలా కాలంగా వినిపిస్తున్నాయని, అయితే ఇప్పటివరకు ఆ ఆరోపణలపై అధికారికంగా ఎలాంటి వివరాలు ప్రజలకు వెల్లడించలేదని పేర్కొన్నారు. అవినీతి ఆరోపణలపై పూర్తి స్థాయి విచారణ నిర్వహించి, తప్పు చేసిన అధికారులు, సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్య వైఖరి వీడి వెంటనే స్పందించాలని, లేదంటే రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని నాయకులు స్పష్టం చేశారు.



# మర్రిగూడలో భూ స్కామ్

○ కాంగ్రెస్ లీడర్ల దౌర్జన్యంపై మండిపడుతున్న గ్రామం

○ముగ్గురు నేతల కబంధ హస్తాల్లో పేదల భూములు - బాధితుల కన్నీటి గాథ

**మర్రిగూడ, మే 30 (జనం సాక్షి)**
మర్రిగూడ మండలం లో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు కీలక నేతల అనైతిక చర్యలు, అరాచకత్వం ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపుతోంది. చట్టబద్ధంగా భూమి కొనుగోలు చేసుకున్న సామాన్యుల పాలిట ఈ నేతలు యమపాశంలా మారారని స్థానికులు ఆరోపిస్తున్నారు. తమకు ఏమాత్రం సంబంధం లేని భూములపై కన్నేసిన ఈ ముగ్గురు నేతలు నిజమైన పట్టాదారులను భయభ్రాంతులకు గురిచేస్తూ దౌర్జన్యపూరిత బేరసారాలకు తెరలేపారు. "ఇంద్ర" సినిమా స్టైల్‌లో భూమిని ముక్కలు చేసి పంచుకునేలా స్కెచ్ వేస్తున్నారని, అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఆగడాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

వృద్ధాప్యం, అవిటితనంతో కొట్టుమిట్టాడుతున్న కుటుంబాలను సైతం వదలకుండా ఈ నేతలు వేధిస్తున్నారు. సొంత భూమిని అమ్ముకోలేక, పోలీస్ కేసులు, రెవెన్యూ ఇబ్బందులతో సతమతమవుతున్న ఓ వృద్ధురాలి దీనస్థితి కంటతడి పెట్టిస్తోంది. "చేతులు జోడించి వేడుకుంటున్నా, నా బతుకు నన్ను బతకనివ్వండి" అంటూ ఆమె కన్నీరు పెడుతోంది. కోర్టు పరిధిలో ఉండాల్సిన సివిల్ వ్యవహారాల్లో పోలీస్, రెవెన్యూ యంత్రాంగాలను అనవసరంగా జోక్యం చేసుకునేలా ఈ నేతలు ఒత్తిడి తెస్తున్నారని తెలుస్తోంది. ప్రతినిత్యం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ అధికారులను విసిగిస్తున్న వీరి తీరు సొంత పార్టీ నేతల్లోనే తీవ్ర అసహనాన్ని కలిగిస్తోంది. పేదల పక్షపాతిగా పేరుగాంచిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. "అధికారం అంటే ప్రజా సేవ అని నమ్మే రాజన్న, తన పార్టీ ముసుగులో చెలరేగుతున్న ఈ ముగ్గురు భూ స్కామ్ లీడర్ల అరాచకాలను అడ్డుకోవాలి. నిజమైన పట్టాదారులకు రక్షణ కల్పించి, అక్రమార్కులను కఠినంగా శిక్షించాలి" అని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. మండలంలో మరో నయీమ్‌గా చెలరేగుతూ, గొడవలు పెడుతూ, రెచ్చిపోతున్న యువ నేతపై బాధితులు దుమ్మెత్తిపోస్తున్నారు. పార్టీ ప్రతిష్టను కాపాడటమే కాకుండా, ప్రజల్లో విశ్వాసాన్ని నిలబెట్టాలంటే ఎమ్మెల్యే కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.






# అక్రమ సిలిండర్ల పట్టివేత.. కేసు నమోదు

**భూదాన్ పోచంపల్లి, మే 30 (జనంసాక్షి):**
పట్టణ కేంద్రంలోని చిన్న బజారులో సివిల్ సప్లై ఇన్‌స్పెక్టర్ అజయ్ బాబు ఆధ్వర్యంలో ఆకస్మికంగా దాడులు నిర్వహించి అక్రమంగా నిల్వ ఉంచిన 14 డొమెస్టిక్ సిలిండర్లు, మూడు కమర్షియల్ సిలిండర్లను పట్టివేశారు. అనంతరం అక్రమంగా నిల్వ చేసిన సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. అక్రమంగా సిలిండర్లను విక్రయించినా, నిల్వ చేసినా కఠిన చర్యలు తీసుకుంటా మని అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుళ్లు నర్ర ప్రభాకర్, కొండల యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాస్ కార్యక్రమంలో ఉత్తమ విద్యా వాలంటీర్లకు సర్టిఫికెట్ల ప్రదానం






**సర్టిఫికెట్లు ప్రధానం చేస్తున్న ఎంపీడీవో ఏ జానయ్య**

**పెన్‌పహాడ్, మే 30 (జనంసాక్షి) :**
మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా ఏపిఎం అంజయ్య అధ్యక్షతన శనివారం నిర్వహించిన ఉత్తమ విద్యా వాలంటీర్లకు సర్టిఫికెట్ల ప్రధానం కార్యక్రమానికి ఎంపీడీవో జానయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ఉల్లాస్ కార్యక్రమం ద్వారా మహిళా సంఘాల సభ్యులలో అక్షరాస్యతను పెంపొందించేందుకు కృషి చేసిన ఉత్తమ వాలంటీర్లకు సర్టిఫికెట్లు అందజేయడం అభినందనీయమన్నారు. మహిళల విద్యాభివృద్ధి, సాధికారతకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. అనంతరం ఒగ్గు సుధ, జంజిరాల గిరిజ లకు ఉత్తమ వాలంటీర్ల సర్టిఫికెట్లు అందజేశారు. అదేవిధంగా మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిబిరాలలో భాగంగా కిశోర బాలికలు సైకిల్ తొక్కడం నేర్చుకునేందుకు సైకిళ్లను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. బాలికలు ప్రతిరోజూ సైకిళ్లను వినియోగించుకుని శిక్షణ పూర్తయిన అనంతరం వాటిని సంబంధిత సంఘాలకు తిరిగి అప్పగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిసి వెంకన్న, అకౌంటెంట్ స్వరూప, వివో సురుగు పద్మ, వివో ఏలు మమత, జయమ్మ, ధనలక్ష్మి, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.